ఓం

ఉపాఖ్యానమంజరి



గ్రంథకర్త

ధవళ వేంకట బలరామయ్య.

(Teachor. B. T. B. School. Ichapur.)

సోంపేట పంచానన ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడినది.

1932

 (Price 0—5—0

ఓం

ఉపాఖ్యానమంజరి



గ్రంథకర్త

ధవళ వెంకట బలరామయ్య.

(Teacher. B T. B. School Ichapur.)

సోంపేట సంతాన ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడియె.

1932

(వెల 0—5—0

ఉపోద్ఘాతము.

ప్రస్తుత మీమూలఁజూచినను ఆంధ్రభాషాభ్యుదయ విషయ విచారణములే యుద్ఘోషింపఁబడుచున్నవి. ఆంధ్రుల యదృష్ట విశేషమున నాంధ్ర విశ్వవిద్యాలయము లభించి యాంధ్ర భాషయందున్నత పరిజ్ఞానము నందగోరువారికి చేయూతనొసఁగ జూచుచున్నది. ఆంధ్రభాషలో జ్ఞానము చిన్నతనమునుండి సంపాదించిననే కాని యాంధ్ర విశ్వవిద్యాలయ ప్రణాళికలోనున్న పదార్థరసాయనాది శాస్త్రముల నేర్చుకొనుట యసంభవము. కావుననే పలువురాంధ్ర పండితులిక్కాలమున బాలురకుపయోగించు పెక్కుగ్రంథముల రచించుచున్నారు. బ్ర॥ శ్రీ॥ ధవళ వెంకట బలరామయ్య పంతులుగా రట్టివారిలో నొకరు.

ఆంధ్రబాలురకు భాషాజ్ఞానమే కాక ప్రాచీనభారతీయ చరిత్రలు దెలియు టత్యవసరము. దానిని "ఉపాఖ్యానమంజరి" కొంతవఱకు చేకూర్చుచున్నది. ఇందలి శైలిమృదువై బాలురకు సుబోధమై యుండుటయు, కథలు శిశువులకు చిత్తాకర్షకములగుటయు నీ గ్రంథము పాఠశాలలలో పాఠ్యగ్రంథముగా నుండఁదగినది.

బ్ర॥ శ్రీ॥ బలరామయ్య పంతులుగారు గ్రంథరచనకు గడంగుట కిదియే ప్రథమ ప్రయత్నమైనను రచనాపద్ధతి చాలవఱకు బహుగ్రంథ రచయితలనుంబోలెఁ గానవచ్చుచున్నది. బోధనాములందత్యధికమై యనుభవముగలవారగుటచే వీరిరచనలు లోకసమ్మతములు. బాలురయ్యు నిట్టి యుత్సాహవంతులగు వీరిట్టి గ్రం

ధములనేకముల రచించి యాంధ్రభాషామాత నలంకరించుటకు పరమేశ్వరుడు సర్వశక్తుల నొసంగుగాత.

ఇచ్ఛాపురం
23—9—32

విద్వాన్ కత్తి సాంబమూర్తి శాస్త్రి.
విద్వాన్ కత్తి కామేశం.
విద్వాన్ కత్తి వెంకటసుబ్బారావు.
ఆంధ్ర పండితులు.

విన్నపము.

ఆర్యులారా!

నేను రచించిన యీచిన్ని పొత్తములలోని [illegible] మహాపురాణములలోనివి. పురాణములలోని కథలు [illegible] ధముగా నిమిడియున్న కతంబున వానిని సులభముగ తెలిసి [illegible] న వారియొక్క కుతూహలము నొడమ నీపనికి పూనుకొన్నాడను. ఇందు మధ్యమధ్యను భారతభాగవతములలోని పద్యములను [illegible] కథాసుధారసములోని పద్యములను బొందుపఱచితిని. నా గ్రంథ[illegible] మున కియ్యదియే ప్రథమ ప్రయత్నంబు గాన దోషములు [illegible] లుండవచ్చును. కాన వానిని మన్నించి నాకు [illegible] ప్రార్థించుచున్నాడను.

ఇచ్ఛాపురం
23—9—32

ఇట్లు విధేయుడు,
భవర వెంకట [illegible]
గ్రంథకర్త.

విషయసూచిక.

అంకితము.



ఉ॥ బాల్యంబునను దుష్టవైరుల నెల్లఁబట్టి
దర్పమడంచిన ధారుణీధవుకి
అవతారపురుషుఁడై యవనిలో జన్మించి
సీతఁ జేఁబట్టు సుశీలునకును
దాసజనంబులు గోరిన యిష్టంబులను పొంద
తీరుగులాంశ నట్టి శ్రీరామునికి
సత్యసత్యవ్రత ప్రఖ్యాతుఁడై నెగడుచు
విఖ్యాతిగను రఘువీరునకును

తే॥ ధరణి నవతారపురుషుఁడై దవరినట్టి
రామమూర్తికి గుణశీల రంజితునకు
చందమామకు పోలిచ్చు చందమున
నంకితంబిచ్చుచున్నాఁడ నాంధ్రులారా!
ధవళ వెంకట బలరామయ్య
కృతికర్త.

౧. సత్యవ్రతోపాఖ్యానము



క॥ పావనములు దురితలతా
లావనములు నిత్యమంగళ ప్రాభవ సం
జీవనములు లక్ష్మీప్రద
భావనములు వాసుదేవ పదసేవనముల్.

భాగ.

మన భారతఖండమున నార్యావర్తమను నొకానొక పుణ్యభూమి గలదు. అచ్చోట కలహంసలు, బకములు మొదలగు పక్షులును, కలువలు, తామరలు మొదలగు పుష్పములును, నిర్మలోదకములును గలిగి సరోవరం బొకటుండె. అద్దాని కిరుప్రక్కలను నానావిధ పుష్పవృక్ష లతాదులు శోభిల్లుచుండెను.

వేదాధ్యయన తత్పరులును, మహనీయ గుణగరిష్ఠులును నగు మునిశ్రేష్ఠుల కాలవాలమై యచ్చోటొప్పుచుండె.

ఇట్లుండ నొకానొక దినమున మునిశ్రేష్ఠు లందరును నిఖిల పురాణవ్యాఖ్యాన వైఖరీసమేతుడైనట్టియు, రేపకడ సత్యనైమిత్తిక స్నానాదికంబు లాచరించి, సత్కృతుండై, సుఖాసీనుండైనట్టియు, నితాంతకరుణోపేతుండైనట్టి సూతునింగని, హరి మత్స్యావతారం బెత్తుటకు కారణంబును, మీనరూపంబున నెచట విహరించి యేమి చేసినదియును, సవిస్తరముగా బోధింపుమని వేడ సూతుం డిట్లు వారలకు జెప్పె.

“మహనీయగుణగరిష్ఠులైన మునిశ్రేష్ఠులారా! ఇయ్యది మున్ను పరీక్షన్మహారాజడిగిన భగవంతుండగు శుకుడాతనికి జెప్పె

ను. అతడు చెప్పిన తెరంగు యీయది 'నే విన్నవించెద. సావధానమనస్కులరై వినుడు.”

తొల్లి ద్రవిడ దేశమును సత్యవ్రతుండను రాజు ధర్మశీలుడై పరిపాలించుచుండెను. అతని దేశమున కృతమాలిక యను పేర నొక నది యొప్పారుచుండెను.

ఒకానొక దినమున నా భూతలేశ్వరుడు హరినిగూర్చి నిష్ఠా గరిష్ఠుడై నదీతటమున తపము గావించెను. పిదప నాతడు హరి సమర్పణంబుగా దర్పణము విడుచుండ దోయిలిలోని కొక మీను పిల్ల వచ్చెను. దానిం గాంచి రాజులికిపడి మరల దాని నా జలమునందు వదలెను. అదేమి చిత్రమోగాని యా చేప పిల్ల జలములోనుండి మనుష్య వాక్యములతో రాజున కిట్లనియె.

“రాజా! నీవు సుగుణాకరుడవని, శరణాగత వత్సలుడవని, ధర్మశీలుడవని నీచెంత జేర నన్ను మరల నడియేట ద్రోసివైచితివా? నీకు కొంచెమయినను కరుణలేకపోయెనా? జాలరివాండ్రు వలల బట్టుకొని యమదూతలవలె వచ్చుచున్నారే; వారు వలవేసి నన్ను బట్టుకొనిన నేమిచేయుదును? ఓ ఆర్తశరణ్యా! నన్ను రక్షింపుము. నన్ను కఠినులగు జాలరుల కప్పగింపకుము” అని దీనాలాపము లాడ నాతని మనస్సు కరగి మరల నా చేపపిల్లను తన కమండలమున వైచికొని తన స్థానమునకు గొనిపోయెను.

ఆ రాత్రికా ఝషమందే యుండి ప్రభాతకాలమున భూపతితో తనకా కమండలము సరిపోకుంట కష్టముగా నున్నదనియు అందున మఱియొక పెద్దపాత్రి తెమ్మని కోర రాజాశ్చర్యయుతుడై యేమియుదోచక పెద్దపాత్రి నొకదానిని దెచ్చి అందు జలమును పోసి దాని యందుంచెను.

అదేమి చింతయోగాని ముహూర్తకాలమున మీనము మఱింత పెద్దదాయెను. ఆ పాత్రియు దానికి చాలకుండెను. మరల నా మీనము "ధరణీనాథా! ఈ పాత్రియందుండుటయు నాకు కష్టముగానే యున్నది. కావున వేరొక చోటి యందుననుంచుము." అని యడుగగ నా క్ష్మానాథుడు కేమియు తోచక కొంతతడవాలోచించి ఒక చిన్న మడుగు నందుంచెను.

ఇంకను నది శరీరమును పెంచుచునే యుండెను. అప్పటికి సుమారైదు చేతుల నిడివి కలదాయెను. తనకా మడుగున తిరుగుటకైనను స్థలంబు చాలదనియు నింకొక దానియందు తనను నిడువమనియు నా ఝషము వేడ నా భూపతి విస్మయమునంది యేమి చేయుటకును తోచక జలపూరితమైన యొక కొలనియందు విడచెను. మరల నది జలాశయంబు చాలినంత పెరిగి యున్మ్ర చాలదని సత్యవ్రతునితో జెప్ప నాతడు విసుగుచెంది, భయముతో మేనగతయు కంపమొంద కొంతతడవాలోచించి యిందేదియో మాయ యున్నదని యెప్పటివాడు గావునను, శరణాగత వత్సలుడు గావునను, మరల దానిని మహార్ణవము చెంతకు గొంపోయి యుప్పహా పవిత్ర జలము నందు విడచెను.

అప్పుడా మత్స్యము "ఓ రాజేంద్రా! యింతవరకు పెంచి యిప్పుడీ ఘోరజలచరములకు నప్పగించుటకే మహార్ణవమున నన్ను విడచితివి! ఇన్నినాళ్లు నను కన్నకుమారునివలె నన్ను పెంచి యిప్పుడిట్లు చేయ న్యాయమా? "పరోపకారార్థ మిదం శరీర" మనునట్లు శరీరము పరుల కుపకారము చేయుట కేగదా! పరిత్రాణమునకై ప్రాణమునైనను త్యాగము చేయవలసినదిగదా! అందున నన్నెట్టులైనను రక్షింపుము." అని పలుకుచుండ నరేశ్వరము

ను పెంచుచుండెను.

కొంతవడి రాజు దీర్ఘాలోచనాపరుడై "ఓ మీనరాజమా! నీవొక్కదినమున నెంతశరీరమునైనను పెంచుచుంటివే. ఇట్టి మీనముల నేనెన్నడును గాంచియుండలేదు. మీనజాతికి ఇట్టి శరీరముండునా? నీవు మీనమువు గావు. నిజముగా శ్రీహరివే యని తలచెద. నా శరీరము కంపమొందుచున్నది. నీవు నిజముగా నారాయణుడవే. దీనులకు, భక్తులకు, మాకును నీవే దిక్కు. నీ లీలావతారము పోల్చ నా తరమా. శ్రీహరీ! ఇదే దండప్రణామము లాచరించుచున్నాడ. నీవు లీలామానుషుడవు. లక్ష్మీపతివి. ఆదిశేషశాయివవు. శంఖచక్రగదా పద్మములు ధరించి వైకుంఠపురమున లక్ష్మీసమేతుడవై లీలావినోదములు పొందువాడవు. అట్టి మీరే మీనరూపమేల దాల్చితిరో యెరిగింప ప్రార్థించుచున్నాడను." అని కరములు మోడ్చి నిలువబడెను.

అయ్యవసరంబున మీనరూపధారియైన పురుషోత్తముడు వేడుకొనుచున్న సత్యవ్రతమహారాజునకీక్రింది విధముగ నానతిచ్చెను.

"ఓ భూపాలా! ఈరాత్రి కేడవ దినమున సముద్రగర్భమునకొక పగులు నిండును. అంతటితో నీ కల్పాంతమగును. స్వర్గ, మర్త్య, పాతాళములు పూర్తిగను విలయాగ్నిలోన నాశనమగును. అంతలో నొక పెద్దనావ వచ్చును. దానియందోషధీలతాదులును, బీజములును నుండును, సప్తమహర్షులు దాని యందుండుదురు. నీవు దాని నధిష్ఠింపుము. వారియొక్క శరీరకాంతియే యా చీకటిలో మినుకుమినుకు మనుచుండును. నీటిపై నావ తేలుచుండును. నావ నెట్టుచు జలచరములు కొట్టుక వచ్చినయెడల వానిని నేనుద్ధరించెద. అలల వ

లిన నావ కేమియు ప్రమాదము రాకుండ నే గాపాడెద. సుడిగాలు లవలన నావ తిరుగబడకుండ నా కొమ్ముతుదిం బదిలముగాబట్టి నీకును, సప్తమహర్షులకును ప్రమాద మేమియు వాటిల్లకుండ గాపాడెద. మిమ్ముల రక్షించుట కే కాదు. ఇంకను చేయవలసిన కార్యములు గలవు. నా మహిమ పరబ్రహ్మమని యనుకొనుము. నన్నే నమ్మియుండుము. నన్ను నమ్మినవారికి కీడు మూడజాలదు. నిన్ననుగ్రహించితిని. నీ న్యాయధర్మములే నిన్ను కాపాడినవి. నీవు జాగ్రత్తగా కాలమునకు వేచియుండుము." అని చెప్పి సత్యవ్రతుండు జూచుచుండగా మీనరూపధారుడైన యా శంఖచక్రగదాధారి యంతర్ధానుడాయెను.

అటుపై సత్యవ్రతుడు కొంతవర కానందాంబుధి నోలలాడి, తన నయనములతో ప్రత్యక్షముగా మాధవుని జూడగలిగినందులకు సంతోషించుచు నాతని సేవజేసి ధన్యుడనైతినని యానందపరవశత్వంబున మైమరచి కొంతవడికి తెలివిగాంచి చేపరూపమునుధరించి తనకుగాన్పించిన పుండరీకాక్షుని యడుగులు మదిని దలచుకొనుచు నతని సేవ జేయుటవలననే వైకుంఠభోగ మనుభవించినట్లు సంతసించుచు నా శంఖచక్రగదాధారి తననేత్రములకు గట్టినట్లుండ నతనిభజింపుచు వచ్చుటనొక దర్భశయ్యగావించుకొని తూర్పునకు దర్భ కొంచెమెత్తుగానుంచి యది దిండుగా భావించుచు శిరస్సు దానిపై నుంచుకొని దర్భశయ్యపై బరుండి యేడుదినము లెప్పుడు పూర్తి యగునను కొనుచు సంతోషముతో లక్ష్మీనారాయణునిభజింపుచు కాలమును గడుపుచుండెను. అతని మనస్సున వేరొక యాలోచన లేకుండెను. ఎల్లప్పుడును కేశవ, నారాయణ, మాధవేత్యాది నా

మములుగల వైకుంఠవాసుని మదిని దలచుచుండెను.

ఇట్లుండ మెల్లగా విఘడియలు, ఘడియలు, యామములు, పగళులు, రాత్రులు పోవుచుండెను. ఇట్లు మెల్లగా నేనుదినములు గడచినవి. సత్యవ్రతుడు మరింత సంతోషమును బొందుచుండె. కల్పాంత మాయెను.

అయ్యవసరంబున పూర్వవాయువులు వీచెను. పడమట దిశను సప్తవర్ణములతో ప్రకాశమానముగా నింద్రచాపము గానుపించెను. ఆకసమంతయు నల్లని కారుమేఘములతో నిండియుండెను. మేఘములు దక్షిణదిశకు బరుగులిడుచుండెను. ప్రపంచ మంతయు గాఢాంధకారముగా నుండెను. వర్షధార లెడతెగిపిలేక ధరణీతలమున బడుచుండెను. మధ్యమధ్యను కాంతికాంతి గలిగించుటకు మత్త కాశను మేఘముల మధ్యనుండి జిగేలు జిగేలుమని మెఱపులు మెఱయుచుండెను. భూమిని బ్రద్దలు జేయునట్లు బాంబులవలె మహాభయంకరముగా నుఱుములు మొరయుచుండెను. జీవులన్నియు భయముచే భీతవులగుచు పరుగులిడుచు వర్షధాటికాగలేక యుసురుల బాయుచుండెను. యెటుజూచినను నెడ తెరపిలేక నీరు ప్రవహించుచుండెను. ఇట్టి జలనాశములన్నియు జీవులను మ్రింగివేయుచుండెను. ఇట్లు ప్రపంచమంతయు నల్లకల్లోలముగా నుండెను.

అంతనమ్మహారాత్రియందు కమలభవుడు ప్రాణిచయముల నెల్లన్నిటిని సృష్టించుచుండుటచేత నలసటజెంది, విసువుజెంది బద్ధకమున నోరడలు నగచుకొనుచు, నావులించుచు, వృజించుటమాని, కొన్ని ములనసియుండుటకును నొప్పులుమూసికొని, తనహస్తము తలకిందనుంచుకొని దానినెదింపుగా భావించుకొనుచు, గురువె

ట్టుచు, కలలుగనుచు, నిద్రాదేవికి లోనయి, యలసియుండుటచే గాఢనిద్రా పరవశుడయ్యెను.

అయ్యవసరంబున, హయగ్రీవుడను రక్కసుడు [illegible] లసి గాఢనిద్రయందున్న పరమేష్ఠిం గాంచి, మిక్కిలి సంతోషముతో, తన రాక్షసకృత్యములు మహోత్సాహమున తనలో ననుకొనుచు, విధాతయొద్దనున్న నాల్గువేదములను కొల్లగా నపహరింప దలచి, దగ్గరకుబోయి, వానిని చంకను బెట్టుకొని, తపోలోకమునకు వీడి చను సంతోషముతో సీఘ్రముగవచ్చి, యిక నా వేదములతో దరి నెవ్వరుందురని శంకించి, యెందుదాచుటయని యాలోచించి సము ద్రోదకమున, కొంతవడికి మున్నీటమునిగిన బాగని తలంచి వే దములను బట్టుకొని యెవరికిని తెలియకుండునట్లుగా దొంగరక్కసుడు మెల్లగాబోయి మున్నీట మునిగెను.

ఈ విధముగా రక్కసుడు యలసి [illegible] గాఢ నిద్ర [illegible] మున్న బ్రహ్మ యొద్దనుండి నాల్గు వేదములను దొంగిలించుకొని [illegible] వానిని పం [illegible] చి [illegible] వేదములను బ్రహ్మకియ దలచియు [illegible] మహర్షియు [illegible] తులలను, పిడరాసలను, కర్మప్రా ప్తి మొద [illegible] సహాయాజను గా [illegible] దలంచియు, [illegible] మున్న [illegible] ముఖ్యమున, [illegible] పదమును, యెంచి [illegible] ష్టియును, [illegible] [illegible] రిరముతో [illegible] [illegible] లక్షణమైన [illegible] [illegible] పర్యాయము [illegible] [illegible].

ను, నింకొక పర్యాయము జలమున మునింగి యీదుమిసి యీదుచు, వే రొకప్పుడు మింటికి యుల్లంఘించుచు, కొంతవడికి రౌద్రాకారము ను జూపుచు, వేరొకప్పుడు తనశరీరమును జపింపచు, నింకొకప్పు డు జలచరములతో గూడియాడుచు లీలావినోదములు జేయుచుండెను.

ఆ విధమున మహార్ణవములు [illegible] చుండు నవస రంబున సత్యవ్రతమహారాజునకు ధ్యానించుచుండి సహస్రకాంతి నారాయణప్రేరితంబైన యొకనావ నీటిపై దేలుచు నగపడి కను గూచచ్చి నిలచెను. దానింగని దానిపై [illegible] బీజములు నిడుకొని లక్ష్మీనారాయణుని ధ్యానించుచు తానును, కశ్య పాత్రి, భరద్వాజ, విశ్వామిత్ర, గౌతమ, వసిష్ఠ, జమదగ్ని మొద లగు సప్తమహర్షులును నీటిపై నావమీద కూర్చుండిరి.

వారట్లు నావలో కూర్చుండి [illegible] దేలుచు, తన ముందట మీనరూపధారియై తమ్ము కాపాడుచున్న లక్ష్మీనారా యణుని, [illegible] గదాచక్రాంకి [illegible] ప్ర [illegible] సము జేయుచు, వేదనారాయణ గానంచుచుండు [illegible] ముల జలచరంబులు [illegible] తో [illegible] యుండుటను వినుచుండ సత్యవ్రతుండు మత్స్యాకారమును దాల్చిన శ్రీమన్నారాయణుని ఈ విధంగా స్తుతించెను.

"ఓ పరమ మంగళ కరుణ [illegible] దేవ! మహా [illegible] దానవహర!

"[illegible] సంసార వి
[illegible] దేలు [illegible] దైవమా
[illegible] ఘనులై కైవల్య [illegible]

ప్రమదంబందుదు రక్షిసీవు కగుణం బాలింపుమువిశ్వాత్మకా॥

ఉ. కన్నులు గలవాఁడు మఱికానని వానికిఁ ద్రోవఁ జూపగా
జన్న తెఱఁగు మూఢునకు సన్మతి దాగురుఁడౌట సూర్యుఁడే
కన్నులుగాఁగ భూతములఁ గాంచుచునుందుర మేశ మాకు నా
ద్యన్నరయు మూర్తివై గురుడవై యలసద్గతి జాడఁ జూపవే॥

మ. చెలివై చుట్టమవై మనస్థితుఁడవై చిన్మూర్తివై యాత్మవై
వలనై కోర్కులపంటవై విభుఁడవై వర్తిల్లు నిన్నెల్ల కే
వలు వెంటంబడి లోకమక్కట వృథాబద్ధాశమై పోయెడిఁ
నిలువన్నేర్చునె హేమరాశిఁ గనియున్ నిర్భాగ్యుఁడంభశ్శయా

క. ఆలింపుము విన్నపమిదె
వేలుపుగమిఁ జేని నిన్ను వేఁడి కొనియెదన్
నాలోని చిక్కు మానిచి
నీలోనికిఁ గొంచుఁబొమ్ము నిఖిలాధీశా."

(భాగవతము)

ఇట్లు సత్యవ్రతుండు ప్రార్థించిన మత్స్యరూపంబున మున్నట విహరించుచున్న నారాయణుడు సంతసించి, యాతడు పురాణ పురుషుడగుటం జేసి సత్యవ్రతునకు సాంఖ్యయోగ క్రియాసహితయగు పురాణ సంహిత నుపదేశించెను.

అట్లుపదేశమును పొందిన పిదప సత్యవ్రతుండు మహానందముతో నీ మహాకల్పమున వివస్వతుండన బరగిన, విరోచనునకు శ్రాద్ధదేవుండుగా జన్మించి శ్రీమన్నారాయణుని కరుణాకటాక్ష వీక్షణముల వలన మోక్షమును పొందినవాడై యేడవ మనువయ్యెను.

అవ్విధంబున సత్యవ్రత మహారాజునకు సాంఖ్యయోగక్రి

యానహితయగు పురాణసంహిత నుపదేశించి జెమరేంబు నిందువ రకు పంచరించి, నిశాంత సమయము వరకు వేచి, జలచరాకారుం డగు శంఖచక్రగదాధారి యా నిశీధి సమయమున ప్రళయ కాల రుద్రునివలె బహురౌద్రముతో మున్నిట వేదములతో దాగియున్న దొంగ రక్కసుండగు హయగ్రీవు నెదిరించి, వానిని వధించి, వేదములను స్వీకరించెను.

ఇది యిట్లుండ నచ్చట బ్రహ్మలోకమున ప్రళయావసాన సమయంబున మెల్లగా తన యవయవంబులు గదలించి, బెద్దయావు లింత యావులించి, శరీరము విరచుకొనుచు, గనులు నులుముకొనుచు, బద్ధకముతోడ ప్రక్కకొత్తిగిలి కొంత సేపటునిటుదొర్లి నిదానముంచి మేల్కాంచి సృష్టిసంధాతయగుచు లేచి మెల్లగా కూర్చుండెను. అతనికి నిదుర యింకను జాలదాయెను. కాని యెందులకో తెలివిగాంచి కూర్చుండెను. పిదప నాతను శ్రుతులను వెదకెను. కాని యవి గాన్పింపలేదు.

ఆ నిశీధిసమయమున మీనరూపమును ధరించిన శ్రీమన్నారాయణుండు దొంగరక్కసుండగు హయగ్రీవుని పరలోకమున కంపి వాని యొద్దనున్న వేదములగైకొని వచ్చి, నిదుర నొందియున్న నీరజాసనునకు మహానందమున శ్రుతులనిచ్చి సంతసము నవిస్తారముగా నెఱిగించెను. అప్పుడు పుష్పవృష్టి కురిసెను. దేవతలందరు వైకుంఠవాసుని బొగడిరి. దేవదుందుభులు మ్రోగెను. మునుల స్తోత్రపాఠములు మిన్నుముట్టెను. బ్రహ్మలోకమునను, విష్ణులోకమునను, నెచ్చటజూచినను సంతోష నినాదములు వినవచ్చుచుండెను. నీరజాసనునకుపోయిన వేదములుమరలవచ్చినందు

లకు కొంతతడ వానందాంబుధి నోలలాడి శ్రీహరిని మెచ్చుకొనెను. లక్ష్మి, పార్వతీ, సరస్వతులు, వరమేశుని గొనియాడిరి. ఎచ్చట జూచినను జయజయధ్వనులు వినబడుచుండెను.

ఆహాహా! సత్యవ్రతమహారాజు శ్రీహరినిగూర్చి తపముగా వించి, హరిసమర్పణంబుగా తర్పణమువిడి, తన ధర్మగుణమువలన పరిత్యక్తంబుగా తన నయనములతో హరినిగాంచి, యాతని సేవించి, మహాప్రళయ సమయంబున శ్రీహరిచే ప్రేరేపితమైన నావనెక్కి సప్తమహర్షులతో హరినిభజించుచు నావయందు కాలక్షేపము చేసి మీనరూపధారియగు లక్ష్మీనారాయణునివలన సాంఖ్యయోగక్రియా సహితయగు పురాణసంహిత నుపదేశమును పొందినవాడై తుదకు నేడవ మనువయ్యెగదా. ఆనాడు కూర్చొనుట్లైనట్టి [illegible] మీాఘుడు నారాయణుడను తనకుమారుని "నారాయణా" యని పిలచినంతమాత్రమున విష్ణువుచే గొనియాడబడెను.

అందున "శ్రీహరినినమ్మి ధ్యానించు వారికి దేనికికొరతయుండదు" అని సకల పురాణేతిహాస వైఖరీ సమేతుడైన సూతుడు ఋషిశ్రేష్ఠులకందరకు సవిస్తరముగా జెప్పెను సంభ్రమాలో[illegible] విష్ణుని మన[illegible] సూత[illegible] నందనునుగూర్చి చేతులుజోడించి కొంతపడి [illegible] వెలుంగవాసు [illegible] ధ్యానసం[illegible]

సీ॥ [illegible] గంగ నోగెంపక్రి ముంజెల నుతుపవు
వంపంబు [illegible] సమునకును
గండంబు మండిత కుండలద్వయమునకు
దండంబు సత్కార భంగమునకును
దండంబు సురవేదం [illegible] కునకు

దండంబు రాక్షస ఖండనునకు
దండంబు పూర్ణేందు మండలముఖునకు
దండంబు తేజఃప్రచండునకును॥
తే॥ గీ॥ దండముద్భూత పుణ్యప్రధానునకును
దండముత్తమ వైకుంఠ ధామునకును
దండమాశ్రిత రక్షణ తత్పరునకు
దండ మురుభోగినాయక తల్పునకును"
(భాగవతము)



౨ చిత్రకేతూపాఖ్యానము

పూర్వకాలమున మన భరతఖండమున కలంకారమై శూరసేన దేశమొప్పారుచుండెను. ఆదేశమును చిత్రకేతుడను రాజాగ్రేసరుం డీతిబాధలు లేకుండ, న్యాయమార్గమున ప్రజలందఱు సంతసమొందునట్లు పాలనము సేయుచుండెను.

అతడట్లు న్యాయధర్మములతో ప్రజాపాలనము చేయుటంజేసి యాతని నందఱును దైవమువలె జూచుచు శ్రద్ధాభక్తులతో మెలగుచుండిరి. ప్రజలందఱు చోరాది భయములు లేక పాడిపంటలు సమృద్ధిగాగలిగి సుఖముగా కాలముపుచ్చుచుండిరి.

అతడు సౌందర్యవతులును, సద్గుణవతులును, సత్కుల ప్రసూతలునగు కోటి నలినముఖులను వివాహమై వారితో నిష్టోపభోగంబుల గాంచు సుఖముల ననుభవించుచుండెను. "ఇష్ట సంపదకిద్దరుభార్యలు, ముష్టికిమూడుసంచు"లను నట్లొకరిద్దరుభార్యలతో సంసారము చేయుటయే బహుకష్టమందురు. అట్టితఱి నతడుకోటిమందిభార్యలతో నెట్లుసంసారము చేయుచున్నాడో యూహింపవశముగాదు.

ఈ ధరణియందెంతటి రాజాధిరాజులైనను, నెంతధనముండినను, భార్యలెందఱున్నను, నేమిప్రయోజనము? ఎవరుప్రశ్నించినను పిల్లలెందఱని ప్రశ్నించెదరుగాని ధనము నడుగరుగదా! వైభవములనడుగరుగదా! అందువలన ప్రతిమనుజునకును సంతానము కావలయునను కోరికయుండక తప్పదు. సంతానము లేని యెడల సంతాపముగనే యుండును.

పాపము! చిత్రకేతమహారాజు వెయ్యివేల భార్యలను గలిగియు వారితో రతిసుఖముల ననుభవించుచుండియు, రూపవంతుడయ్యు, యౌవనములో నుండియు, సత్ప్రవర్తనుడయ్యు, సత్యము, జగత్తంతయు వ్యాపించిన కీర్తియు, సకలభోగ భాగ్యములను కలిగియు, సంతానమనునది లేకపోవుటచే శోకసాగర నిమగ్నుడై యుండెను.

ఇట్లు సంతతిలేక విచారసాగరమున మునిగియున్న యా సార్వభౌముని భవనమున కొకదినమున నంగిరసుండను మునిశ్రేష్ఠుడు వచ్చెను. అన్నరేంద్రుడాతని రాక నెఱిగి యెదురుచని తోడ్తెచ్చి యర్ఘ్యపాద్యాదులొసగి సుఖాసీనుం జేసెను. అయ్యాంగిరసుండు క్ష్మాపాలునిచే నతిథి సత్కారములబొందినవాడై కుశలప్రశ్నల డిగి క్షేమమెఱింగి "రాజా! ఈ రాజ్యమంతయు నీ యాధీనమేగదా! పృథివ్యాపస్తేజోవాయ్వాకాశ మహాదహంకారములను నేడింటిచే రక్షింపబడుచున్న జీవునివలెనె యమాత్య జనపదదుర్గద్రవిణసంచయ దండమిత్రంబులను యేడు ప్రకృతులచే రక్షింపబడుచున్న వాడవై యా ప్రకృతి పురుషులందే భారమువైచి రాజ్యసుఖముల ననుభవించుచున్నాడవుగదా? భార్యలు, భృత్యామాత్య పరిజనములందరును నీకు లొంగియుండువారేగదా? అట్టి రాజాధిరాజవైన నీ ముఖమేల చిన్నవోయియున్నదో యెఱిగింపుము" అన ధరణీవల్లభుడతని కిట్లనియె.

"మునివరా! మీ తపోమహాత్మ్యమువలన మీ రెఱుగనిదేమున్నది. మీయొద్దనే నేమిదాచియుంచగలవాడను. సర్వము మీకు విశదమే గదా" యని శిరస్సువంచుకొని యూరకుండెను.

అంగిరస మహర్షి చిత్రకేతుని యభిప్రాయం బెఱింగి యమిత్రానురాగముగలవాడై "పుత్రకామేష్టి" యను యాగమును జేసిన పుత్రులు పుట్టుదురని చెప్పెను. అందులకా క్షత్రపాలుడమిత సంతసమును బొందినవాడై వెంటనే యజ్ఞమునకు వలయు మునిశ్రేష్ఠుని వలననెఱిగి దానిని తెప్పించెను. పిదప యజ్ఞమును ప్రారంభించి పుత్రకామేష్టి వేల్చి యజ్ఞశేషంబును తనపెద్దభార్యయగు కృతద్యుతికిచ్చెను. ఆమె పరమానందభరితురాలై భర్త యిచ్చిన యజ్ఞశేషంబును కనులకద్దుకొనుచు దానిని భుజించి గర్భముదాల్చెను.

పూర్వము సంతానములేనివారు "పుత్రకామేష్టి" యాగము చేయుట వాడుక. సూర్యవంశపురాజును, శ్రీరామునితండ్రియైన, అయోధ్యాధీశుడైన దశరథుడు సంతానము లేక వశిష్ఠుని [illegible] పుత్రకామేష్టిగావించి యజ్ఞపురుషుడిచ్చిన పాయసము తనభార్యలకిచ్చుట వలన వారుగర్భముధరించి పుత్రులనుగనిరి.

కృతద్యుతికి ఒకటి, రెండు, మూడు, యిట్లు మాసములు [illegible] మాసములునిండెను. ఒక శుభదినమున [illegible] శుభముహూర్తమున ఆమెకు దేదీప్యమానముగ ప్రకాశించుచున్న కుమారుడుదయించెను. దంపతులానందము వర్ణింప వలనుగాదే. [illegible] వర్తమానమంతటను వ్యాపించెను. సమస్త భృత్యామాత్యులందరు పరమానందమును బొందిరి. [illegible] చిత్రకేతుడు పుత్రోత్సవము [illegible] గావించెను.

[illegible] దినదినాభివృద్ధి [illegible] షోడశకళలతో దేదీప్యమానముగ ప్రకాశించుచుండెను. [illegible] ఒకటి, రెండు, మూడు, నెలలు [illegible]

వి. పదునొకండవదినము వచ్చెను. ఆదినమున మాతాపుత్రుల కభ్యంగస్నానము గావించిరి. చిత్రకేతుఁడునభ్యంగస్నానముగావించినవాఁడై సకలభూషణభూషితుఁడై బాలపారి మహోత్సవమున సుతునకు జాతకర్మములు గావించి, బ్రాహ్మణులకు గో, భూ, హిరణ్య, వస్త్ర, కన్యకాన్నదానములను విరివిగా జేసి కొండొకనాఁడు నామకరణముజేసియు గ్న్యదంపతుల దర్శనంబిచ్చి ఎవరికేకావలసినది వారికదానముజేసి వరి మానందకరణీతి హృదయమై యుండెను.

ఆదినమున బంధువులందరును వచ్చియుండిరి. ఆ పందిరును భోజనశాలయును, చిత్రకేతునకు లేక లేక కలిగిన పుత్రుని నామకరణోత్సవమునకొందును పౌరులుతీర్చి కూర్చిరి. మరియు సుగంధపుష్పహారములును, రజతపు పత్రములును, వేసి యుండెను. వెండికంబములతో నిర్మింపబడియుండెను. అవెట్లనగా

క॥ కుందనప్పుఁ బళ్లెరంబుల
పందిపగాఁ బట్టి భోజనాసనములం
దందఁజనోర్ధ్వములఁ బెం
పొందఁగ వావిరి పనులకు నెసఁగఁ జిందఁగ॥

సీ॥ కుందేలు బచ్చిపులు బూరెలప్పడములు
కాయగూరలు మొదలగు బహుపదార్థ
నాములంబును దేవతాసన్నిధిఁ గ్రొత్తఘ
లంబులు నిరాకులములనుతము
గోపాలాన్నపాలు కూచ్చిములి పాలు
బొబ్బట్లు బూరెలు మోదకములు
లును బెండివిరియంబులు పనసపప్పు మొదలగు

ఫలములు బనసపండుల తొనలును
బెండివంటలు మీఁగడల్కండ చక్క
రయు ఘృతంబును జంభీరరస విలగ్న
దధియు వడ్డింప నామ్రేడితంబుగాను
వలచి భుజియించె నిరుదేవ బంధుజనము॥
(శివకథా సుధారసము)

అందరును భోజనముల గావించి తాంబూలముల వేసికొని ఉచితమర్యాదలబొంది మరుచటిదినమున యెవరిసదనములకు వారు బోయిరి.

లేక లేక కుమారుడు కృతద్యుతియందు కలుగుటవలన చిత్రకేతుడా కుమారునియందలి మోహముచే నామెయందు బద్ధానురాగుండై ప్రవర్తించుచుండెను. మిగిలిన భార్యలందరును తమకు సంతానములేక పోవుట యట్లుండ, కృతద్యుతియందు రాజునకు గల యనితానురాగమునకు పుత్రుడే కారణంబని యీర్ష్యాపరులైరి. ఏ విధమున సవతితల్లులు ఈర్ష్యకలిగియుందు రందరకు విశదమే. అందులకే సవతితల్లి ప్రియకమనికూడ ననెదరు. అట్టి యీర్ష్యం జేసి సవతితల్లులు దారుణమనస్కలై పిల్లవాడు మరణించినయెడల మరల క్ష్మాతలేశుని ప్రేమ తమయందలియందు సమముగానుండునని యెంచి యొకదినమున నెరికిందెలియకుండ తేజోమూర్తియగు కుమారునకు విషము పెట్టించిరి. ఆవిషము పాపమా కుఱ్ఱని దేహమంతయు ప్రాకియంతటి సుందరాకారుని వికృతాకారునిజేసెను. ఆ విష ప్రయోగమున బాలుడు మరణము నొందెను.

వానిమరణము దాదిమొఱింగి యాబాలునిజూచికడువిచార

మున గ్రిందబడి పొరలి పొరలి యేడ్చుచు కడుదీనవయై మెల్లగా లేచి పొంగిపొరలివచ్చుచున్న దుఃఖముతో కృతద్యుతియొద్దకు బోయి సమముగా మాటయైన చెప్పజాలక యామెతోపాటు, మరల, మరణించిన బాలుని యొద్దకువచ్చెను.

మరణించిన యా సుగుణాకరుని, సుందరాకారుని, కుమారునిగాంచి జననియెంతనివిలపించెనో యేమని వ్రాయుదును. పాపము సంతానము లేక లేక యొకకుమారుడు బుట్టెను. అతడే వంశకర్తయని యామె పొంగెను కాని యిప్పుడదంతయు నిరాశయయ్యెగదా. కుమారుడు మరణించెగదాయని గుండెలు బాదుకొనుచు కన్నీరు మున్నీరుగా కాల్వలుగట్ట నావంకరుహాక్షి యేడ్చుచుండెను.

ఆ యార్తనాదము విని భూతలేశుడు భయము ముప్పిరిగొన నేమియుతోచక వెంటనేపోయి మరణించిన సుతునింగని మోహావేశంబున బాలునిపైబడి రోదనముచేయుచుండెను. భృత్యామాత్య బంధువులందరు శోకనిమగ్నులై చుట్టు నిలువబడియుండిరి. ఆ దంపతులదుఃఖమేమని చెప్పుదు.

అట్టి సమయమున బ్రహ్మపుత్రుడైన యంగిరస మహాముని, నారదమహర్షుల వారితో కూడివచ్చి మరణించిన కుమారునిపై మూర్ఛిల్లినవానింబోలె పడియున్న రాజునింగని "రాజా! నీ విట్లు విలపించుట తగునా?

సీ॥ నీకు వీఁడెవ్వఁడు ♦ నీ వెవ్వఁడకటోక
సంతాపమందెదు ♦ నారయంగ
పుత్రమిత్రాదులు ♦ పూర్వజన్మంబున
నెవ్వసివారలో ♦ యెఱుఁగఁగలవె

మొదలనదీవేగ ♦ మున నాడకాడకు
సికతంబు గూడుచుఁ ♦ జెదరుచుండు
నారీతిఁ బ్రాణుల ♦ కలిగాలగతి వేఱ
బుట్టుట చచ్చుట ♦ పొసఁగుచుండు
ఆ॥ గానభూతములకు * గలుగు భూతంబులు
మమతతోడ విష్ణు * మాయఁ జేసి
కనికపలనేల * ధృతిఁ దూలఁగానేల
బుద్ధిఁ దలపవలదె * భూతసృష్టి॥

చావుపుట్టుకలకు నిజము లేదు. ఈశ్వరుడు తన [illegible]నే భూతజాలంబులవలన భూతముల బుట్టించును, వాని [illegible] తనే రక్షించును, హరించును, స్వాతంత్ర్యంబు లేని తనవ[illegible] బాలునివలె పనికి లేని దేహాద్యుపపత్తి దేహంబుచేత [illegible] త్రిదేహము నాత్మదేహమువలన కలుగుచుండును. [illegible] వలన బీజము పుట్టుచుండును, పుట్టువాటి గిట్టుట తెల్పదు. [illegible] మున దేవమానవాది జీవుల దేహశరీరములలోనికి వచ్చుచుండు [illegible] దంతయు స్వప్నమువంటిది. అన్నియు మనోమాత్రములు, [illegible] మోహాంధకారమున బడి [illegible] [illegible] యుండును." అని బోధించ చిత్రకేతుడు ఉల్లాసమున [illegible] నోరు విప్పి వారలతో "అయ్యా! మీరు [illegible] [illegible] యిట్లు ఉపదేశించు మీరెవ్వరు? నాకు బుద్ధిగలుగ[illegible] బ్రహ్మర్షులైన [illegible] వసిష్ఠ, గౌతమ, కపిల, [illegible] మహాత్ములలో నెవరైనా, లేక సిద్ధసాధ్యగంధర్వ కిన్నర కింపురుష[illegible] ములలోని వారలో తెలియకున్నది. నాకిట్టి జ్ఞానోపదేశమును

గావించిన మీరలెవ్వరో తెలియఁగోరుచున్నాఁడను" అనెను.

"ధాత్రీనాథా! నేనును నీకు పుత్రుఁడు కలుగునట్లు చేసిన యంగిరమునిఁడను. ఈతఁడు బ్రహ్మపుత్రుఁడైన నారదమహర్షి. నీవు దుస్తరంబగు పుత్రశోకమున మునుఁగుటఁ గాంచి నీకు పరమజ్ఞానం బుపదేశింప నిటకు వచ్చితిమి. ఈ రాజ్యవైభవంబులు, భార్యలు, సంపదలు, మున్నగునవన్నియు ననిత్యములు. చంచలములు. మరియు రాజ్యము, ధనము, మొదలగునవన్నియు శోక, మోహ, భయాపీడితులుగా జేయును. కాని యివి సుఖములనీయఁజాలవు. కాన వీనియందు మోహముంచుకొనక త్యజించి నిర్మలమైన మనంబుతో నాత్మగతి వెదకికొనుము" అని యంగిరసుండు పలుక పిదప నారదుండు "రాజా! ఉపనిషద్రహస్యంబైన యీనా యుపదేశంబు మంత్రింబెవ్వఁడేని సప్త రాత్రంబులు పఠించిన నతఁడే మోహంబు వదలి నిత్యత్వంబుగ భగవంతుని సేవించి శీఘ్రకాలమున నుత్తమపదవి పొందును నీవు నీకుమారుని కళేబరముపైఁబడి నేడ్చుచున్నావు గాని నీకు నీతనికి నెట్టి సంబంధమును లేదు. కావలసిన యెడల జూడుము." అని మృత బాలుని కళేబరంబు గాంచి "ఓ జీవుడా! యీ కళేబరమందు ప్రవేశించి నీ జననీ జనకుల దుఃఖమును బాపి మిగిలిన కాలము బ్రతికి నీ తండ్రియొక్క సింహాసన మధిష్ఠింపుము." అని జెప్పెను.

అప్పుడా జీవుడు "మునిశ్రేష్ఠా! నిజముగా ప్రాణికి వావి వరుస లున్నవా? పూర్వకర్మానుసారంబుగా జీవి జన్మనొందుచుండును. అంతియె కాని వీరు నాకిప్పుడు తల్లిదండ్రు లెట్లగుదురు? జీవికి చావు లేదు. మనము పాతదుస్తులు విడిచి, క్రొత్తదుస్తుల ధరించునట్లు జీవి కొంతకాలమునకు కళేబరమును విడచి మరియొక కళే

బరమున ప్రవేశించును. ధనవంతుడు మంచిదుస్తులను, పేదవాఁడింకొక రకపు దుస్తులను ధరించునట్లు పూర్వకర్మానుసారముగా జీవి జన్మల నొందుచుండును. ఇదియంతయు దైవమాయ. దీనిం గనుఁగొనఁజాలక నరులు నాభార్య, నాపిల్లలు, నాబంధువులు నను మమకారమును వదలక మోహావేశమున గొట్టుకొనుచుందురు. అంతియేగాని నాకును, వీరికిని సంబంధమేమి? వీరు నాకొరకై దుఃఖింప బనిలేదు." అని నుడివి యంతర్ధానము నొంద చిత్రకేతుఁడును, కృతద్యుతియు, బంధుమిత్రులు నాశ్చర్యము నొందినవారలై శోకంబుల విడచి మోహంబుల బాసిరి.

పిదప నా రాజదంపతులు యమునానదికిం బోయి యచ్చట కుమారునకు నుత్తర కర్మంబులు నిర్వర్తించిరి. పిదప భూకాంతుని భార్యలందరు జ్ఞానవతులై బ్రాహ్మణులచే నిరూపింపబడిన వ్రతము నొకదానిని గావించి బాలహత్యాదోషంబు నివర్తింప జేసికొనిరి.

పిదప చిత్రకేతుడు గాఢపంకంబునం బడి పైకివచ్చు గజంబునంబోలె గృహాంధకూపంబు నుండి వెడలి కాళిందీ నదికిం బోయి యందు స్నానము జేసినవాఁడై నారదునకు నమస్కరింప భగవన్మంత్రంబు నారదుం డతని కుపదేశించి యంగిరసునితోఁ గూడి బ్రహ్మలోకమునకు బోయెను.

అట్లు చిత్రకేతుండు భగవన్మంత్రం బుపదేశము పొందినవాఁడై, దానిమార్గంబున నిరాహారుండై, సమాధి నియతుండై, యామంత్రంబును విధియుక్తముగా సప్తరాత్రంబులు పఠించి, సప్తరాత్రాంతంబున నారాయణ రూపంబైన యావిద్య మహిమం జేసి

డొక దివ్య విమానంబును, పీతాంబరధరు యనుగ్రహంబును బొం ది మనోగమనంబుచే మూడులోకములయందును సంచరించుచుం డెను.

అప్రాంతమున మంత్రి ప్రభావంబునం ద్రిజగములం జరియించుచుండగా గొన్నిదినంబుల పిదప నొక్కచోట

సీ. తారహార పటీర* ధవళ దేహమువాని
రమణీయ నీలాంబ* రంబు వాని
మణికిరీటస్ఫుర* న్మస్తకంబుల వానిఁ
గంకణ కేయూర* కరము వాని
గస్తూర సురభిదీప్త* కటిసూత్రముల వానిఁ
దరళ యజ్ఞోపవీ* తముల వానిఁ
నతి సుప్రసన్న వ* క్త్రాంబుజంబులవానిఁ
కరుణా వివృత్త నే* త్రముల వాని
ఆ. సిద్ధమండలంబు ♦ సేవింపఁ బుణ్యప్ర
సిద్ధి వెలసినట్టి ♦ యుద్ధచరితుఁ
బద్మలోచనునకుఁ ♦ బాదపీఠంబైన
ఘనునిఁ బన్నగేంద్రుఁ ♦ గాంచె నతఁడు
(భాగవతము)

అట్లు దేదీప్యమానముగా ప్రకాశించుచున్న నాగేంద్రుని చిత్రకేతుఁడు గాంచినవాఁడై, కల్మషములేని మనస్సు కలిగి, నేత్రములనుండి ముత్యములవలె నానందబాష్పములు క్రిందబడుచుం డ నెదురుగా సాష్టాంగదండ ప్రణామంబు లాచరించి కరములు మోడ్చి నిలువంబడి కొంతవడి నోటమాటరాని కతంబున నూరకొ

ని పిదప నాలోక గురుని నిట్లని సన్నుతి జేసె.

"క. అజితుఁడవై భక్తులచే
విజితుఁడవైయుంటి విప్రు దువ్వేసురతో దర్క
విజితాత్ములగుచుఁ గోర్కులు
భజియింపనివారు నిన్ను బడయుదురె హరీ.

ఉ. నీ విభవంబులీ జగము నించుట యుంచుట నాశమొందుటల్
నీ విమలాంశజాతములు నెమ్మి జగంబు సృజించువారలౌ
దేవ భవద్గుణాంబుధుల తీరము గానక యోగిబృందముల్
నావిధిఁ జర్చ సేయుదురు వారికి నీగతి దొప్ప వారలే

క. పరమాణువు మొదలుగఁ గొని
పరమమహదంతమగు మధ్యపరివర్తనచే
స్థిరుఁడవు త్రయీవిధుండవై
పరి పర్యాద్యంతమధ్య పరివృతగతివై."

(భాగవతము)

దేవా! నీ ప్రవృత్తి స్థితిలయము కారకుండవు. జగదాత్మ స్వరూపుడవు. అట్టి మీ దర్శన భాగ్యమువలన నే ధన్యుడ నైతి. నే పూర్వజన్మమున యువరాజుగా దేవర్షి నారదమహర్షి యనుగ్రహించి భగవన్మంత్రం బుపదేశించె దానం జేసి మీ దర్శనభాగ్యము లభించినది." అనెను.

అట్లు విన్నవించుచున్న చిత్రకేతునకు శేషుండు "ఓ రాజా! నారదుండును, అంగిరసుండును నీకు తత్త్వజ్ఞానము నిచ్చిన వారలవలనే నీవు నన్ను జూడ గల్గితివి. నాయందు నీకు భక్తి కల్గినది.

ఈ భూ త జా ల ం బు ల న్ని యు నా

రూపమే. నేనే భూతభావనుడను. ఈ చతుర్దశ భువనంబులు నా యందిమిడి యున్నవి. నేనే యీ పదునాల్గు భువనములందు నెరికి ని తెలియకుండ సంచరించుచున్నాడను. నీ వీదుచున్న సంసారసాగర మేమియు పారము లేనిది. ఇదంతయు నొకలీల. జన్మలలో మానవజన్మము ఘనము. అందును పురుషుడై జన్మించుట దుర్లభము. మాతృగర్భమున మానవు డున్నంత కాలము తత్వజ్ఞానుడై యుండి నాభక్తుడై నన్ను జూచుచుండును. భూమిపై బడినపిదప వాడు తత్వజ్ఞానరహితుడై యనేక పాపకర్మము లాచరించుచు, సుఖదుఃఖముల ననుభవించుచు, సంసారసాగరమున నీదులాడుచు నన్ను మరచును. కాని కొందరు జ్ఞానవిజ్ఞానములు తెలిసికొనిన వారలై నాకు భక్తులగుదురు. అట్టివారు నా యనుగ్రహంబున ముక్తి నొందుదురు. నే భక్తపరాధీనుడను. నన్నే నమ్మియుండుము. అరిషడ్వర్గముల విడువుము. నీవు నా యందు భక్తి శ్రద్ధాపరుండవై నన్ను కన్నులారగని ధన్యుడవైతివి.” అని యా శేషభగవానుడు చిత్రకేతునకు జెప్పి యదృశ్యుండయ్యె.

చిత్రకేతుడు తత్వజ్ఞానముకల్గినవాడై ద్రోణాది శైలంబులను, వింతస్థలములను, సంకల్పసిద్ధప్రదేశంబులను శ్రీమన్నారాయణ దత్తంబగు దివ్యవిమానమారోహించి యానందాంబుధి నోలలాడుచు, నారాయణ సంబంధమైననాటకములను, హరికథల నాడించుచు, కేశవ, నారాయణ, మాధవేత్యాది నామములుగల శ్రీమన్నారాయణు నెల్లప్పుడు స్మరించుచు నింకొక చింతలేక హరి నామస్మరణామృతంబు గ్రోలుచు కాలము పుచ్చుచుండెను.

ఒకానొకదినమున దివ్యవిమానంబు నధిరోహించి విద్యా

దరాప్సరసలు తన్నుఁ గొల్వ వారి గానామృతము వీనులకానందము గొల్పుచుండ హిమవత్పర్వత ప్రాంతంబున నేగుచు,

శా॥ ఆవిద్యాధర భర్తగాంచె హర సీ ♦ హారామృతాహాసమున్
శ్రీవిభ్రాజితమున్ నిరస్తగిరిజా ♦ సేవాగతాయాసమున్
దేవాసీక వికాసమున్ శుభమహా ♦ దేవాంఘ్రి సంవాసమున్
భూవిఖ్యాత విలాసముం ద్రిభువనీ ♦ పూతంబుఁ గైలాసమున్॥

(భాగవతము.)

అచ్చట నారజత పర్వతముపై మునులు దేవతలు మొదలు గాగల వారు స్తోత్రము చేయుచుండ, ప్రమథగణములు గొల్చుచుండ, మృదంగాది వాద్యములతో నాట్యములు జరుగుచుండ, భృంగీశ్వర చండీశ్వరులు గొల్చియుండ, కొందరు చామరములు వీవ, కొందరు గానము సల్ప, గౌరిని వామాంకమునం జేర్చికొని మహానందంబున నా మహేశ్వరుడు నిండుకొలువున నుండఁగాంచి యూరకొనక చిత్రకేతుడు పకపక నగి లోకమాతవినుచుండ,

"లోకగురుడును, ధర్మస్వరూపుడు నయ్యు మునిశ్రేష్ఠులు మొదలగు వారందరు కొలువుకూటమున నుండ సిగ్గుపడచి యిల్లు ధర్మ సభలయందు నింతులతోఁగూడి యుండదగునా?" అనెను. అందులకు శంకరుడేమియు ననక సభ వారందరు జూచుచుండ నవ్వియూరకుండెను. కాని పార్వతి శంకరుం బెక్కు ప్రల్లదములాడుచున్న చిత్రకేతుంజూచి "మమ్ముల నిందించుటకు జగములందన్నిటను జ్ఞానవంతుడ యీతడు. భృగు, నారద, కపిలమహర్షులకంటె నెక్కువ న్యాయధర్మము లెఱిగినవాడా? వాడెన్నడును మహేశ్వరు ననుట నే వినియుండలేదు. నాపతియు, సర్వపూజ్యుడునైన స

శంకరు నధిక్షేపించువాడు దండార్హుడు కాడా? సాధుసేవ్యమైన భక్తజనమందారము పాదపద్మ సేవలకు నేమతగునా? ఈనీచుడట్టి వానికెట్లుతగును. కాన ఓపాపాత్మా! యీ నీవు జేసిన పాపంబునకు పాప స్వరూపంబైన రాక్షసుడవై జన్మింతువు గాత" యని శపించి "యిప్పటినుండిమహాత్ములకెగ్గుపల్కకుము"ని జెప్ప చిత్రకేతుడువిమానంబుదిగివచ్చి యాభవానికి సాష్టాంగ దండప్రణామము లాచరించి కరములుమొగిడ్చి నిలువంబడి "దేవీ! నీశాపంబుగైకొంటి గాని పూర్వకర్మమువలన గలిగిన సంసారసాగరమున నీదులాడు మనుజులకు సుఖదుఃఖములు నైజములై యుండునుగదా. పుట్టుట చచ్చుట తప్పదు. అట్లు పుట్టుచు గిట్టుచున్న నరునకు భార్య,బంధువులు, శత్రువులు, మిత్రులు, పిల్లలెక్కడివారలు? ఇదంతయు కల్లగదా. ఎవరికర్మానుసారము వారిని ప్రవర్తింప జేయుచు నీజగన్నాటకమునకుసూత్రధారునివలె ప్రవర్తించువాడాపరమేశ్వరుడేగదా, కావునన్ననుగ్రహింపుము.నాకేమియు శాపభయము లేదు. కాని జగన్మాతవగు నిన్ను దూషించిన పాపంబునకు శంకించుచున్నాడ"వని గౌరీశంకరులకు నమస్కరించి విమానంబెక్కిపోయెను.

పిదప శంకరుడు బ్రహ్మాది దేవర్షి దైత్యదానవ ప్రమథగణంబులు వినుచుండ భక్తులకు, నరకస్వర్గములు, సుఖదుఃఖములను భేదముండదనియు, వారికన్నియు సమానమనియు, చిత్రకేతుడు శాంతమూర్తి, అచ్యుతప్రియుడు, గొప్పభక్తుడనియు, జెప్ప కాత్యాయని శాంతత జెందె.

అట్లు పరమ భాగవతోత్తముడైన చిత్రకేతుకు హైమవతికి ప్రతిశాపంబియ్య సమర్థుండైనను మరల శపింపక యామె మెచ్చె

న శాపము శిరసావహించి త్వష్టయును నాతడింద్రునిపైఁగల కోపముచే నతనికి కీడుచేయుటకై మూడుశిరములు కలిగిన విశ్వరూపుడనువానిని సృజింపవాని నింద్రుఁడు వధించెను. అందువలన త్వష్టకు కోపమధికమై యింద్రుని సంహరించుటకు హోమముచేయ దక్షిణాగ్నియందు రాక్షసుడుగ వృత్రాసురుడను పేరఁబుట్టి యింద్రునకు భయముకల్పించి పేరువడసెను.

ఇట్టి సాధులక్షణములు నారాయణ పరాయణులకుగాని మిగిలినవారికుండుటబహుదుర్లభము.





౩. సావిత్ర్యుపాఖ్యానము.

పూర్వము పాండవులరణ్యవాసము చేయుచుండ నొకదినమున ధర్మరాజు నొద్దకు మహామునివరుఁడైన మార్కండేయమునిం గని యర్ఘ్యపాద్యాదులొసగి యతిథిసత్కారంబుల గావించి సుఖాసీనుం జేసి "ఓ మునిశ్రేష్ఠా! నాకోర్కెను దీర్పంగల సమర్థుఁడవు గాన నిన్నడిగెదను. పతిభక్తి తాత్పర్యంబున సకలదుఃఖంబులను కోర్చి తుదకు శుభంబులొందిన పతివ్రత చరితంబు వినవలయునని నామనంబుత్సహించుచున్నది. మీరు దీనిం జెప్పవలయును" అని యడుగ "ఓ యుధిష్ఠిరా! సావిత్రియను రాజపుత్రి చరితంబు జెప్పెద వినుము. అది పవిత్రోత్తరంబగును" అని యీవిధమున వర్ణింపఁదొడఁగె.

పూర్వము మనభరతఖండమున మద్రదేశమను నొక్కటి వెలయుచుండెను. ఆ దేశపురాజు ధార్మికుండును, మహాత్ముండును, అనేక యాగంబులు చేసినవాఁడును, సర్వభూతహితరతుండును, సత్యవంతుండును, వేదంబులు బాగుగా నభ్యసించినవాఁడును, దానశీలుండును, న్యాయమార్గంబుల ప్రజాపాలనము చేయువాఁడునగు "అశ్వపతి" యను నారాజు పాలించుచుండెను.

ఇంతటికి నాతనికి సంతానము లేని కారణంబున దుఃఖితుండై యుండెను అందువలన బ్రహ్మదేవుని భార్యయు, బ్రాహ్మణులచే నుదయమున గాయత్రియనియు, మధ్యాహ్నము సావిత్రియనియు, సాయంకాలము సరస్వతియనియు, బూజింపబడుచున్న సావిత్రీదేవిని నిష్ఠా

గరిష్ఠుడై దీక్షతోడ వరుసగా పదునెనిమిది వత్సరములు కొలువ నొకదినమున నాతని కాదేవి నిజరూపమున ప్రత్యక్షమయి తనయెదుట కరములు మోడ్చి నిలువబడియున్న యశ్వపతినిగాంచి "రాజా! నీభక్తికి మెచ్చితిని. నీ కిచ్చవచ్చిన వరమీయ సిద్ధురాలనై యున్నదానను." అనయు నాతడ దేవికి సాష్టాంగదండ ప్రణామంబు లాచరించి "దేవీ! నీ కరుణాకటాక్ష వీక్షణములవలన నాకన్నియు గలవుగాని సంతానమునం దొక్కటియే లేదు. "అపుత్రస్యగతిర్నాస్తి" అని పెద్దలు చెప్పుదురుగాన నాకొకపుత్రుని దయచేయుము. అన "మహేశా! నీకు రూపలావణ్య రాశియగు నొక సుపుత్రిక జన్మించును" అని దేవి వాక్రుచ్చెను.

అందులకు "తల్లీ! ధర్మదేవతా! నీవు ప్రసన్నవైనపుడేని నాకోర్కె సఫలముచేయరాదా? నా కిచ్చవచ్చిన దిచ్చెదనంటివే కాన పుత్రునొక్కని ప్రసాదింపుము." అని యశ్వపతి దీనుడై వేడ నయ్యోగమాత "భూపాలా! నీకోర్కె మున్నె కమలసంభవున కెఱింగించిన నీకొకకన్నియ నాతడు నియోగించె. బ్రహ్మ వ్రాసినవ్రాత తప్పదుగదా. నేనేమి సేయుంగలదాన. కాని నీకు కొంతధైర్యము కలుగజేసెదను. నీకు కలుగబోవు పుత్రికవలనకొంతకాలమునకు సుపుత్రశతమును బడయగలవు. అందుకై విచారింపకు" మని చెప్పి యద్దేవి యంతర్ధాన మొందెను.

పిదప నశ్వపతి ధర్మపత్నియగు మాళవిగర్భము దాల్చెను నవమాసములు నిండినపిమ్మట నొకశుభదినంబున సుముహూర్తమున మాళవిషోడశ కళాపూర్ణుండగుచంద్రునింబోలె దేదీప్యమానముగా ప్రకాశించుచున్న పుత్రికను గనెను. ఈ వార్త విని ప్ర

జలెల్లగు మిక్కిలి సంతసిల్లిరి.

అశ్వపతిమిక్కిలి యానందమునొంది పదునొకండవ దినమున బాలసారె మాహాత్మ్యముగావించి సావిత్రీదేవి యనుగ్రహమున పుట్టుటంజేసి "సావిత్రి" యని పుత్రికకు నామకరణముగావించి బ్రాహ్మణులకు గో, భూ, హిరణ్య, రజతాన్న దానములను విరివిగా జేసెను.

ఆకన్నియ శుక్లపక్షచంద్రునివలె దేదీప్యమానయై దినదినాభివృద్ధి పొందుచుండెను. ఆమెను చూచి యాదంపతు లిరువురును పరమానంద భరితులగుచుండిరి.

కొన్ని దినముల కామెకు యౌవనము ప్రాప్తించి దేవలోక కాంతలకంటె మిన్నయగునట్లామె వెలుగుచుండెను. అశ్వపతి యట్టికూతుం జూచుచు, నీమెకు యౌవనము సంప్రాప్తమైనది. ఈమె గుణవయోరూపముల కనుకూలుడైన వరు డెవ్వడైన దొరకునాయని యాలోచించుచుండెను.

సాళ్వదేశమును సత్యశీలుడై ద్యుమత్సేనుడనురాజు పాలించుచుండెను. అతని భార్య శైబ్య. కుమారుడు సత్యవంతుడు. ఈ సత్యవంతునకు చిత్రాశ్వుడను నామధేయ మింకొకటి గలదు. ఈ క్ష్మాపాలుడు దైవయోగంబున నేత్రములు పోయినవాడై తనరాజ్యమును శత్రురాజులచే గోల్పడి, రాజ్యమునుండి తరుమబడి దారపుత్ర సహితంబుగా నొకవనంబున చిన్నకుటీరమందు విచారగ్రస్తుడై కాపురము చేయుచుండెను. అహాహా! దైవమాయ యెట్టిది. ధరణీపతియై సకలభోగముల ననుభవించుచుండిన ద్యుమత్సేనుడు కాననములందు నారబట్టల ధరించి దుంపలదిని, కటికి నేలపై బరుండ

వలసి వచ్చెగదా! ఎంతటివారికైనను కష్టములు తప్పవు.

ఆట సావిత్రికి ద్యుమత్సేనుని కుమారుడగు సత్యవంతుని గుణవయోరూపములు తెలిసెను. ఆమె మనస్సాతనియందు లగ్నమయ్యెను. కాని సిగ్గుచే నామె యెరికిని తెలియజేయకుండెను.

ఇట్లుండ నొక్కనా డశ్వపతి యొద్దకు నారద మహర్షులవా రరుదెంచిరి. వారి నశ్వపతి గౌరవించి యర్ఘ్యపాద్యాదుల నొసంగి యుచిత సత్కారములుజేసి ప్రసంగగోష్ఠి వినోదములు సలుపుచున్నయెడ మేఘములమధ్య నొకమెఱపు మెఱసెనా యను నటుల సావిత్రి చెలికత్తెలు ప్రక్కనుండ నచ్చటి కరుదెంచెను. అట్లువచ్చి చెలికత్తెల కొంతదూరమున నుంచి జనకుని చేరి సాష్టాంగదండప్రణామంబు లాచరించిన నతండామెను గ్రుచ్చిచ్చని రొక తలంబున గూర్చుండబెట్టుకొని సంతోషాంబుధి నోలలాడుచుండ నారదమునీంద్రుడమ్మగువను గాంచి మహీపతీ! రాజా! యీ నీకూతును దగిన వరున కొసంగి వివాహము గావింపక యింక నిట్లుల యుంచితివి.' అని యడుగ నశ్వపతి కూతుంజూచి "తల్లీ! నీకు తగిన వరుని చెప్పుటను నాకు గనబడలేదు గాన నీయిష్టమువచ్చిన రాజకుమారుని వరింపుము." అన సావిత్రి కొంతతడవు లజ్జించి పిదప సిగ్గును ద్రోచివైచి నగుచు "తండ్రీ! అంధుడై దైవయోగంబున రాజ్యము శత్రువులపాలుగా పరిస్తుతము కాననములందున్న సాళ్వపతియగు ద్యుమత్సేనునికుమారుడగు సత్యవంతుడను నాతడుగలడు. నన్నాతనికిచ్చి వివాహముచేయ కోరుచున్నదానను." అనెను.

పిదప నశ్వపతి నారదునితో "మునివరా! యీ [illegible] దు లేదుగాన సత్యవంతుని గుణ వయో రూపములు తెలియ...

హ్రించుచున్నాడను." అనెను.

"రాజా! నాకు తెలిసినంత నే జెప్పెద.

సీ. సత్యంబు పలుకుట* సత్యవంతుండన
నగుఁడొప్పు మఱియుఁ జి* త్రాశ్వుఁడనఁగ
నామాంతరంబున* నరనాథ సుతునకుఁ
గలదు తేజంబునఁ* గమలమిత్రు
బుద్ధి నింద్రాచార్యుఁ* బురణించు శూరత
దానవుఁ బోలిరు* వసుధఁ బోలుఁ
గాంతిఁ జంద్రుని కెన* గాఁదగు రూపున
నాశ్వినేయుల సరి* యనఁ దలిర్చుఁ

ఆ. దపము శమము దమము* జ్ఞానంబు సౌహార్ద
భక్తియును గురుల* భావితములు
నతనియందు గాని* యన్యులయందు లే
వంత [illegible] మ* [illegible]

(భారతము.)

[illegible] జన్మమున నుండఁబోదు; లేదు; గాని యాతనియం
[illegible] గలదు. ఆ సంగతి విని శ్రేయస్సు గోరువాడను గాన
[illegible] జెప్పక తప్పదు. అతఁడు పరిణయంబైన యొక్క సంవత్సరము
[illegible] లోకంబున మృతినొందును." అని నారదమహాముని చె
[illegible] "తల్లీ! నీవు మనయం దభిమానము
[illegible] మాటలకు [illegible] బెరిగించిరి. కావున సత్య
[illegible] వరింపుము" అని చెప్పెను.

"[illegible] కలిగినది. పతివ్రత

లకు పతి వియోగముండునా?" అని సావిత్రి యడుగ "అమ్మా! పతివ్రతలకు వైధవ్య ముండదు." అని చెప్పెను.

పిదప నామె "తండ్రీ! వారు చెప్పినది వింటిరిగదా. దేనికైనను మనస్సు ప్రధానము. మనస్సున నొకటియెంచి, వాక్కున నింకొకటి చెప్పినను, చేసినను వారు ఆత్మవంచకు లగుదురు. మొదట నొకని వరించి వారియందు దోషము కలదని వారిని త్యజించి యింకొకరిని వరించి, వారి యందును దోషము కలదని వారిని త్యజించి మరియొకని వరించుచువచ్చిన స్త్రీకివయసుచెల్లువరకు భర్తలు ప్రాప్తించుచునే యుందురు. అది జారిణీ లక్షణము. అందువలన నేనెప్పుడు సత్యవంతుని మనసున వరించితినో యప్పుడే నా కాతడు భర్తయయ్యెను. ఎన్నియాపదలువచ్చిన నింకొకరిని వివాహమాడను" అని పలికెను.

అప్పుడు నారదుడు మద్రేశునితో "క్ష్మాపాలా! నీ పుత్రిక దృఢ నిశ్చయురాలు. ఆమెయొక్క పతీత్వ గౌరవబుద్ధి, మనోనిశ్చయము, బుద్ధిచాతుర్యము మొదలగునవే యామెను గాపాడును. ఆమె మనస్సు త్రిప్పుట మనకు శక్యముకాదు. ఆమె చెప్పినదంతయు న్యాయముగనే యున్నది. కావున నామెను సత్యవంతునకిచ్చి వివాహము గావింపుము. విచారింపకుము. ఆమె పాతివ్రత్యధర్మమే యామెను కాపాడును ఈమెవలన సత్యవంతునకుసంపూర్ణాయువుగలుగును. సంశయమువలదు, సత్వరమే వివాహము గావింపుము." అనిచెప్పి నారదుడు దివంబునకు జనియె.

పిదప నశ్వపతి యీ తెరంగంతయు పూసగుచ్చినట్లు సవిస్తరముగా తనధర్మపత్నియగు మాళవితో జెప్పెను. ఆమె కడు

సంతసించెను. వారు సత్వరముగా ద్యుమత్సేనునికడకు బోయి వివాహము గావింప నిశ్చయించుకొనిరి. అంతనొక శుభదినంబున బంధువులు, మిత్రులు, మంత్రులు, పురోహితులు, పౌరులు, పరివార జనంబులు వెంటరా ధర్మపత్నీ సమేతుడై వారి సంసార యాత్రకు నావయనంబడు కూతును తీసికొని వివాహమునకు గావలసిన వస్తు సంచయముతో గానపమున వాసము చేయుచున్న ద్యుమత్సేనుని యొద్దకు నశ్వపతి బోయెను.

అంధుడగు ద్యుమత్సేనుడు వీరిరాకకు కడు సంతసిల్లి యశ్వపతి కర్ఘ్యపాద్యాదు లొసంగి యుచితరీతిని సన్మానించి వారువచ్చుటకు గతంబేమని యడిగిన మద్రేశు డిట్లనియె.

"రాజోత్తమా! మహాప్రయోజన మొకటి కల్పించి నేను మీవలన కృతార్థుడ నాగోరి వచ్చితిని. నేను చిరకాలము సంతానములేక పదునెనిమిది వత్సరములు దీక్షతో సావిత్రీదేవిని బూజించిదేవియనుగ్రహమున నీకన్యనుగంటిని. ఈమె నామధేయము సావిత్రి. ఈమె నా కులమునకంతకు నావ వంటిది. ఈ నా కొమార్తెను మీ కొమారుడగు సత్యవంతుని కీయదలచి మీయొద్ద కిట్లరుదెంచితి. మీ రీమెను కోడలిగా గైకొన వలెను" అని సావిత్రి చే నమస్కారము చేయించెను.

పిదప ద్యుమత్సేనుడు "అయ్యా! తమరు మంచికులమున బుట్టినవారనియు, లోకోత్తర చరిత్రులనియు, ధర్మిష్ఠులనియు, సత్యశీలురనియు నేనెరుగుదును. మీతో వియ్యమందు టవశ్య కర్తవ్యము. కాని వియ్యమునకు సమత్వ ముండవలయును. నేను రాజ్యము శత్రువులపా లుగా, రాజ్యమునంగీ వారిచే తరుమబడి యీ పూ

కాటవులందు దారపుత్రసహితముగా వాసము చేయుచున్నవాడ ను. అట్టి మేమీకన్నను గోడలిగాగైకొనిన నీబాల, యీ సుకు మారి, యీ కోమలాంగి మాతో నీ విపినములందినములు గడప లయును. హంసతూలికాతల్పములందు పరుండు నీమె పర్ణశాలలందు నారచీరలు ధరించి కటికినేలపై పైటచెఱగు పానుపుగ, హస్తము దిండుగా నుంచుకొని పరుండవలయును. ఈమె నిడుముల పాలుసే యుట నా కసమ్మతముగానున్నది" అనెను.

అందుల కశ్వపతి "హా? మీరట్లన న్యాయముకాదు. ఎల్ల ప్పుడును చీకటులేయుండునా? చీకటి వెనుక వెన్నెల సిద్ధముగదా! రాత్రిపోయిన బగలు వచ్చునుగదా? జ్ఞానహీనులు బాలలు గాని, జ్ఞానవతియైన నా కొమార్తె బాలగాదు. ఇప్పటికష్టములు కొన్ని ది నములకు సుఖములగును. అన్నియు దెలిసిమీరిట్లనదగునా? నే మీ తో వియ్యమందవలయునని గంపెడాశతో నిశ్చయించిన దీనిని ని రాకరింపదగునా? నా మనవి గైకొనుడు" అనెను.

అశ్వపతి వాక్యములకు సంతసిల్లి యాతనితో వియ్యమంద వలెనను కుతూహలము తనకున్నదనియు, తనయుపస్థమునుబట్టి యు ట్లంటిననియు, ఇంటికివచ్చి పిల్లనిచ్చెదనన్న నిరాకరించునంత వెఱ్ఱి ని గాననియు ద్యుమత్సేనుడు పలికి తనయాశ్రమ వాసులైన ముని లనందఱ రావించి వారిచే శుభలగ్న మొకటి బెట్టించి యాశుభల గ్నమున సత్యవంతునకు సర్వశుభ గుణాన్వితయగు సావిత్రి నిచ్చి వివాహము గావించెను. కళ్యాణ మహోత్సవము సంతోష నాద ములతో, మంగళ తూర్యారావములతో శుభముగా జరిగెను.

పిదప నశ్వపతి తనకూతురగు సావిత్రికిని, నల్లునకు సత్య

వంగారునగలను వివిధాంబరాభరణాది సమస్తవస్తువిశేషములనొసగి కూతోనన్నటనదలివి ద్యుమత్సేనునియొద్ద సెలవుతీసికొనెను. మాళవియు కూతును బుజ్జగించి శైబ్యయొద్ద సెలవు తీసికొని బంధుమిత్ర పరివార సహితముగా పోయెను.

సావిత్రి పతిభక్తిగలదై నారచీరల ధరించి యా కాననమున నధిక భక్తి నత్తమామలకు, భర్తకు, శుశ్రూష చేయుచుండెను. ఇట్లు సుగుణవతియగు కోడలు తమకు కలిగినందులకు శైబ్యాద్యుమత్సేనులు సంతోషించుచుండిరి. సావిత్రి యుడుకువతో మెలగుచు, నారదమహర్షి చెప్పినది మనస్సున నుంచుకొని మగని యాయుఃప్రమాణపు దినములు లెక్క పెట్టుకొనుచుండెను. మెల్లగా కాలచక్రము తిరుగుచుండెను ఇక సంవత్సరమునకు నాలుగు దినములు తక్కువగానుండెను. ఇక నాల్గవదినమున భర్త పరలోకగతుడగునని నాటికి "క్రియలేనిది ఫలము సిద్ధింప"దని కడు నిష్ఠతో "త్రిరాత్రోపవాస" మనెడు వ్రతమును జేయబూనెను. ఈ వ్రతము భర్తృదీర్ఘాయుష్కుడు కావలయునని కోరి పతివ్రతలు చేయుచుందురు.

ఈవ్రతమును సావిత్రి చేయుట తెలిసికొని ద్యుమత్సేను డడలి కౌగలించుకొని "తల్లీ! నీవు జూచిన బాలవు; చిరుతవయస్సుదానవు; సుకుమారివి; నీవిట్టుల దుస్తరంబగు వ్రతము చేయుచుంటివి?" అని యడిగెను. అందులకు సావిత్రి "మామగారూ! నాకై మీరు విచారింప వలదు. నే శుభముల గోరి యీ దుస్తరంబగు వ్రతమును జేయుచున్నాను" అన నాతడు సంతసిల్లి యూరకుండెను.

ఇట్లు మెల్లగా మూడహోరాత్రములు గడచెను. నాల్గవదినము ప్రవేశించెను. ఆదినమున సావిత్రి రేపకడలేచి నిత్యనైమిత్తిక కృత్యములదీర్చికొని యీదినమున తనభర్తకు మరణ మాసన్నమగును గదాయని మదిలోవిచారించుచు, భర్తకు, నత్తమామలకు శుశ్రూషయొనర్చి వారికి, నచ్చటనుండు మునులకు నమస్కరించి వారిచే సౌభాగ్యము కలుగునటుల దీవనలందుకొనెను.

మెల్లమెల్లగా భానుప్రొద్దెక్కినది. అప్పుడు ద్యుమత్సేనుడు కోడలింబిలచి "తల్లీ! నీవు దుస్తరంబగు వ్రతమునాచరించితివి. వ్రతప్రకారముగా త్రిరాత్రములు గడచినవి. నేడేల యుపవశించెదవు? మిగులయలసితివి. గనుక నిపుడైన భుజింపుము" అన సావిత్రి "మామా! నేను వ్రతముచేయ నుద్యమించినపుడే యీదినమున గూడ విరోచను డస్తాద్రి కేగువరకు భుజింపరాదని నిశ్చయించుకొంటిని. అందున ప్రొద్దుగ్రుంకిన భుజియించెదను." అన నాతడూరకుండెను.

ఇట్లుండ సత్యవంతుడు గరిడియు, పరశువునుగొని సమిధలలను, పర్ణములను, పండ్లను, దుంపలను, గొనితేరవిపినమునకు ప్రయాణమగుచుండుటగాంచి సావిత్రియాతని పజ్జకుంజని "నాథా! నేనిచ్చటికి వచ్చిననాటనుండి మిమ్ములనేమియు కోరలేదు. ఈదినమున నాకొకకోర్కె జనించినది. మీరు కాదనరని నమ్ముచున్నాను. మీకేమియును కష్టతరమైనపనిగాదు. నామాట నంగీకరించిన చాలును. నేడు మీతోవచ్చి కాననశృంగారము జూడవలయునను వాంఛకలిగినది. నే మీతోవచ్చుటకు సెలవిండు." అన నతడు "కాంతా! నీ వుపవాసవ్రతముచేసి మిగుల డస్సితివి. ఈదినమున నైనను

సీ వింతను భుజింపవైతివి. అట్టినీవు కంటకావృతమైన కాననమున నడచుట కష్టము. నేటిరాత్రి భుజియించిన పిదప వలయు నేని రేపు తీసికొనిపోయెదను. నేను సత్వరమే తిరిగివచ్చెదను" అనెను.

"ప్రాణనాథా! నే నుపవాసమున కృశించితినంటిరి. నే నడువ జాలకపోయిన మిమ్ముల నేల కోరుదును. నాకు

మ॥ ఉపవాసశ్రమ యించుకంతయును నా ♦ యుల్లంబునందోపదీ
విపినంబు ల్ఫలపుష్ప పల్లవఫలా ♦ విర్భూతి నానాలతా
గహనీభంబన విందుజూడ గమదిం ♦ గౌతూహలంబయ్యెన
న్నుపరోధింపకు మింతవట్టు చనవీ ♦ యుక్తుండ వెబ్బంగులన్॥
(భారతము.)

అనెను.

ఆమాటలాలించి సత్యవంతుడు తన మాతాపితరులు న మ్మతించినయెడల తీసికొని వెళ్లెదనని చెప్పెను. ఆమె తత్క్షణమే తన యత్తమామల యొద్దకుబోయి నమస్కరించి "మీకొమారుడు వ నమునకు సమిధలు, పండ్లు, మొదలగునవి గొని రాబోవుచున్నాడు ఆతనితోడ బోయి వనశృంగారము జూడవలెనను కుతూహలము వొడమినది. కావున నా పోకకు మీరనుమతింపవలయు"ననిన వారు కొన్ని యడ్డంకులు చెప్పిరి గాని యన్నిటికి నామె సమాధానమి చ్చుటవలన కొంతవడి యాలోచించి యనుజ్ఞనిచ్చిన నామె చయ్య నజని తనహృదయమున భయము బాధించుచున్నను చిఱునవ్వుమీఱ క భర్తతో వనమునకు బోయెను.

వనమున నాదంపతులిరువురు ప్రయాణము సాగించుచు, నం దలి సారసాకరముల వీక్షింపుచు, వనముసొగసు నొండొరులు చెప్ప

కొనుచు, సరససల్లాపములాడుకొనుచు, మృగములు, విహంగములు కురంగములు మొదలగు జీవజంతువులకు నీడనిచ్చు వృక్షముల జూచి దైవసృష్టికి నానందించుచు, మధ్యాహ్నసమయమున మంచిమంచి పండిన మధురంబులగు ఫలములగోసి గడియ నిండించిరి. సత్యవంతుడు మరియొక్కచో కాష్ఠములగొట్ట నుద్దేశించి కొన్ని కాష్ఠములను మెల్లగా పరశువుతో గొట్టి పరశువు ధరణిపై బడవైచి యాయాసముతో మెల్లగా సావిత్రియొద్దకు వచ్చి "సతీ!

చ॥ ఒడలు వశంబుగాదు భ్రమ ♦ నొందినయట్లు మనంబు దూలెడిం
గడగి శిరంబు శూలవిశి ♦ ఖవ్రిశరంబుల నొంచినట్టిద
ద్యెడ నిలువంగ నోర్వనొక ♦ యించుక సేపు శ్రమంబు దీర సి
యెడ శయనింతు నావుడు సి ♦ తేక్షణ మెత్తని సంభ్రమంబుతోన్

(భారతము.)

నేలగూర్చుండి ముని వాక్యములు దలచుకొనుచు, మనస్సును దిట్టపరచుకొనుచు, లేసి ధైర్యము తెచ్చుకొనుచు, సావపు వేళ వచ్చెగదా యని విచారించుచు ప్రాణేశ్వరుని శిరమునకు తనయంకతలము తలగడగా చేయ నాతడు మెల్లగా శయనించెను.

సత్యవంతునకు శ్వాసము సన్నగిల్లెను. శరీరమంతయు చలువలు క్రమ్మజొచ్చెను. హృదయము దగ్గర ధ్వని తగ్గసాగెను. అట్టి సమయమున నీలమేఘచ్ఛాయ శరీరపువాడును, రక్తవస్త్రధరుండును, ఎనుబోతు వాహనముగ గలవాడును, భయావహ రూపుడునగు పురుషుడొకడు పాశము చేత ధరించి యధిక సంరంభంబున సత్యవంతుని దగ్గరకువచ్చెను. సావిత్రి భయకంపితురాలై మెల్లన శిరయుని శిరము నేలనిడి లేచి నిలువంబడి కరములు మోడ్చి నమస్క

శరీరము వణకుచుండ "మహానుభావా! మిమ్ముల జూచి దైవతముల నితోచుచున్నది. అట్టి మీరెవ్వరు? ఏకార్యమున నిచటికి విజయము చేసితిరి?" అని యడిగిన నప్పురుషుండిట్లనియె.

"తపస్వీ! నీవు పతివ్రతవు గావున నన్ను జూడగలిగితివి. అన్యులు నన్ను చూడజాలరు. నేను యముడను. ఈతడు పుణ్యాత్ముడు గాన నా భటుల బంపక స్వయముగా వచ్చితిని. ఈతడు సమాప్తాయుష్కుండగుటం జేసి యీతని పాశబద్ధుం జేసి తీసికొనిపో వచ్చితిని." అని సత్యవంతుని దేహమునుండి అంగుష్టమాత్రపురుషుని వెడలించి పాశబద్ధుం జేసి దక్షిణాభిముఖుండై పెద్దత్రోవను బోజొచ్చెను.

వెంటనే సత్యవంతుని శరీరము కాంతిహీనమయ్యెను. సావిత్రియు మిక్కిలి విచారించి తనపతిగాత్రము నొక్కచో భద్రము గానుంచి మహాభాగయు, పతివ్రతయు గాన యముని వెనువెంట నతడు పోయిన మార్గమున బోవుచుండ కొంత దడవునకు దండధరుడు వెనుదిరిగి సావిత్రిని గాంచి "కాంతా! నీ వేటికిట్లరుదెంచుచుంటివి. పొమ్ము. ఇటువైపు నీకీత్రోవ యగమ్యాగోచరముగా నుండును."

సావిత్రి:- ధర్మరాజా? మీరిట్లు సెలవీయదగునా? పతులు పోవు మార్గములను సతులు పోవలదా? నా పతిభక్తి కతమున నేరాజాలనని సలహాలు గలవా? అన్ని మార్గములందును ధర్మమార్గము ముఖ్యమైనది అది సజ్జనులయందుండును. అట్టి సజ్జనుల దర్శించుట వ్యర్థముగా నేరదు. మీరు సజ్జనశేఖరులు. అందున మిమ్ముల జూచుటవలన నేను శుభంబుల బొందకపోదునా?

యముడు:- సతీమణీ! నీవాడిన మృదు మధుర భాషణముల కు నేనెంతయు సంతసిల్లితి; గాన నీ పతిజీవము దక్క నేదియైన

నేక వరము కోరుకొనుము.

సావిత్రి:- సమవర్తీ! నా మామయగు సాళ్వభూపతిశత్రు వులచే నోడింపబడినవాడై, నేత్రములు లేక విపినములందున్నవాడు వారికిదృష్టి ప్రసాదింపుము.

"అట్లే ప్రసాదించితిని. నీవిక గాకుము" అని యముడు పో వుచుండెను. వాని వెనుకనే సావిత్రియు నేగు చు ండెను. యముడు వెనుకకుదిరిగి సావిత్రిని మరలగాంచి "తన్వీ! మరల నేల వచ్చుచుంటివి?" అనియడిగెను.

సావిత్రి:- దేవోత్తమా! మీ రెరుగని దేదియును లేదు. ధర్మ గతులన్నియు మీయాధీనమగుటచేగదా మీరుధర్మదేవతలని పిలువ బడుచున్నారు. సమబుద్ధితోడ పక్షపాతములేకుండ యెవరికర్మఫ లములవారికి సమకూర్చుచు న్యాయముగాప్రవర్తించుటచేగదా స మవర్తి వనిపించుకొంటిరి. సర్వమును తెలిసి మీరు నన్ను బొమ్మను ట బాడియా.పతినివిడచి నేనెందుబోగలదానను.

యముడు:- బాలా! నీ వాక్చాతుర్యమునన్ను సంతోషపె ట్టినది. కావున పతిజీవముదక్క వేరొక వరము గోరుము.

సావిత్రి:- దేవా! మహానుభావా? నా మామగారికి పోయి న రాజ్యము మరల లభించునట్లు చేయుము.

యముడు:- అట్లేయగును. పొమ్ము. నీవింక నా వెంట రా వలదు.

సావిత్రి:- ధర్మమార్గానువర్తీ! మీరట్లనదగునా? పతిని వి డచి సతి పోదగునా? అన్నియు తెలిసినమీరు నాపతి వెంట నే వచ్చు చుండ పొమ్మనదరేమి?

యముడు:- సాధ్వీమణీ! నీ పతివ్రతాత్వమునకు కడుసంత సించితి; గాన నీ మనోహరుని ప్రాణములుదక్క నింకేదైన వరము కోరుకొనుము.

సావిత్రి:- తండ్రీ! సమవర్తీ! నాతండ్రియగు అశ్వపతి పరమేశ్వరుని కటాక్షమున సకలైశ్వర్యముల పొందియు పుత్రులు లేరను విచారమునగుందుచున్నవాడు. అతడు పదునెనిమిది వత్సరములు సావిత్రీదేవిని గొలువ నామె ప్రత్యక్షమై నీకుపుట్టు కుమార్తెవలన పుత్రశతమును పొందగలవనియు, సయ్యది విధాత వ్రాసిన వ్రాతయనియు చెప్పెనట. అందున మీరివ్వడు నా జననీ జనకులకు పుత్రశతము కలుగునట్లు వరము ప్రసాదింపుడు.

యముడు:- అట్లేయగును. సంశయింపకుము. నీ వింతదూరము వచ్చిడస్సితివి. నీవింక రాజాలవు పొమ్ము.

సావిత్రి:- దక్షిణాధిపా! నాకు శ్రమయొక్కడిది. పతులచరణములనమ్మి వారినే పరమ దైవములుగా భావించు సతులకు శ్రమయనునది యుండునా? మీకుకష్టముగా నున్న యెడల యీ కొక్కటి విన్నవించి నేపోయెద. ఎవ్వరైన ఆర్యులతో నేడు పదములు గలసిన యెడల వారువారికి చుట్టములగుదురని యందురుగదా. అందున మీకు నే చుట్టమునైతిని; ఇదే నమస్కారము చేయుచున్నదాన. మీ దీవనలందుకొని పోయెద.

యముడు:- సౌభాగ్యవతీ భవ. నీవు నూర్గురు సుపుత్రుల బడయుదువుగాక. ఇక పొమ్ము.

సావిత్రి:- ఓ ధర్మదేవతా! మీ యాశీర్వచనములకు నేకడు సంతసిల్లితి. కాని నాకొక్క సంశయము కల్గినది. నా భర్తను మీరు

తీసికొనిపోవుచుంటిరి. మీయాశీర్వచనప్రకారము నేనునూర్గురుపుత్రులబడయుటెట్లు? ఈ సంశయమును మీరుతీర్చిన నే మరలి పోయెదను.

యముడు:- సాధ్వీ; నీపతివ్రతాత్వమునకు గడు సంతసిల్లితి.

చ॥ కొనుమిదె నీమనఃప్రియుని ♦ గోమలిపెంపు చతుశ్శతాబ్దముల్
మనునిటమీఁదఁ బుత్రులఁ గ్ర ♦ యంబున నూర్వురఁ గాంచుఁ గీర్తివ
ర్ధనుఁడగు సంతతాధ్వర వి ♦ ధానములం బరితుష్టి సేయు న
య్యనిమిషకోటి కెల్లను ని ♦ జాన్వయ మౌళివిభూషణుండగున్ ॥

(భారతము)

పిదప సావిత్రి మిగుల సంతసించి తనవల్లభుని యొద్దకువచ్చి శిరమును మెల్లగా తన యంకతలమున నిడుకొని కూర్చుండి యుండె కొంతవడికి సత్యవంతుడు మెల్లగా ప్రక్కకొత్తిగిలి తెలివిగాంచి తన ప్రాణేశ్వరినిజూచి "సతీ! నే గాఢనిద్రఁబొంది యుంటిని. అటిసమయమున నొక భయంకరాకారుడు వచ్చి నన్ను బట్టి పైకిలాగుచు రలవదలివేసెను. అతడెవ్వరై యుండును?" అనెను.

అందులకామె భర్తతో నయ్యది కల గాదనియు, నిజమనియు, దానివృత్తాంతమంతయు మరుచటిదినమున చెప్పెదననియు, చెప్పి మెల్లగా సత్యవంతుడు లేచెను.

వారు మెల్లగాకొంతదూరము గృహోన్ముఖులై పోయిరి. అప్పుడు సావిత్రి "నాథా! మీరు నడువజాలరని యనుకొనెద. కావున నీరాత్రికిచ్చట విశ్రమించి రేపటి డ బయలుదేరి యింటికిపోదము" అన సత్యవంతుడు "ప్రాణేశ్వరీ! నాశరీరాస్వస్థత బాగుగ నేయున్నది మెల్లగా పోవుదము. నాజననీజనకుల మాకై నేమి పడుచుండి నెల్లరకు

గలవాఁడను. ఇంతకుమున్నెన్నఁడును నింతవరకు కాననమున నుండలేదు. అందున నాతల్లిదండ్రులు నాకై యెంత పరితపించుచున్నారోగదా. నన్నెన్నఁడును సూర్యుఁడస్తాద్రి కేగినపిదప నాతల్లి యావలకు బోనీయదు. అట్టిది నేఁడీదినమున నర్ధరాత్రమున నీవిపినమున గ్రుమ్మరుచున్నవాఁడను. అందులకు నాజనని యెంతవిలపించుచున్నదోగదా. నాతల్లిదండ్రులు నన్ను కనుగానిబయమున నెంచుచుండెడివారే. అట్టివారు నన్ను నేఁడుగానక యెంత పరితపించుచున్నారోగదా. ప్రతిదినమువలెనే నన్నింటికి బోనీయక దైవమెందులకిట్లు చేసెనోగదా. నేనున్నచోఁడ తెలియక నామాతాపితరులచ్చటి మునుల నడుగుచుండగుగదా" అని బహువిధంబులఁ దుఃఖించుచుండ సావిత్రియు దుఃఖాక్రాంతయగుచు భర్తను కౌఁగిలించుకొని నాతని శిరస్సుపై నున్న ధూళిఁ దుడుచుకొని ప్రయాణసన్నద్ధయైన సావిత్రి ఫలముల గఱిడియ భారమునొక్కచెట్టునకు తగిలించివైచి, కొంచెమువండ్లను కాష్ఠములఁగొంచెము బట్టుకొని, యిద్దరును నాశ్రమాభిముఖులై పోయిరి.

అచ్చట నాశ్రమమున ముసలిదంపతులు దష్టిగాధిపుని వనప్రాగమున, నేత్రములు కల్గినవారై, కోడలిని, సుతుని గానక, వెఱ్ఱిగు మున్నిడుగా నేడ్చుచు మునులయొద్దకు పోయి "మునులారా! మా సావిత్రి సత్యవంతులఁ గాంచితిరా?" అనియడుగ మునులందఱు వారికి ధైర్యముఁజెప్పుచుండ నయనలాభమున సౌశ్వర్యము నొందినవారికి ఎదుట సావిత్రిసమేతుఁడై సత్యవంతుఁడరుదెంచిన వారిద్దఱు పుత్రుని కనుఁగొని సంతోషముతో వానిఁ గౌఁగిలించుకొనిరి. మునులును పరమానంద భరితులైరి.

అంతట ద్యుమత్సేనుడు సుతునితో "నాయనా! యింత కాలము వనమున నేమి చేయుచుంటిరి." అని యడుగగ తా నడవికి బోవుటయు, ఫలములగోయుటయు, కట్టెలుగొట్టు సమయమున శిరోవేదనము ప్రారంభించుటయు, పిమ్మట తాను విశ్రమించుటయు, నప్పుడు తన్నొక్క పురుషుడు నిగ్రహించుటయు జెప్పెను. సావిత్రి మామగారితో జరిగినది చెప్ప నూహించెనుగాని తన ప్రభావము తాను చెప్పుకొనుటకు సిగ్గుజెంది యూరకుండెను. అట్లు మాట్లాడుకొనుచు నిజాశ్రమాభిముఖులై పోయిరి.

అచ్చట ధర్మదేవతా ప్రభావంబువలన మాళవి గర్భము ధరించెను. అంతట నా దంపతులు సంతోషించుచు యోగమాయా బలములు మదిని తలచుకొనుచు, పుత్రులు కలుగుదురని నానందము పొందుచుండిరి. వివాహము నాటనుండి నాయన కూతుం జూడనందున ఆమెను జూడవలెనను వాంఛ కలిగెను. అందున నాతని భయములను సావిత్రి సత్యవంతులతో చెప్పుకొని వచ్చుటకు సమయము దేరి ద్యుమత్సేనుని కుటీరము నొద్దకు వచ్చి వారి నచ్చట గాంచి యంధులుగనా యెచ్చటి కేగగలుగుదురని యూహించుచు నట్టు చూచుచుండ గొంచెము దూరమునకు సావిత్రి సత్యవంతులు, శైబ్యా ద్యుమత్సేనులు, కొందరు పరివారముతో నచ్చట గాంచి నాటి కేమిగాబోవు శైబ్యద్యుమత్సేనులకు దృష్టి కలిగినందులకు చాల సంతోషించుచు వందనము గూడి యాశ్రమమునకు వచ్చిరి.

శైబ్యాద్యుమత్సేనులు దృష్టి కలిగినందున వచ్చిన వారిని గాంచి సంతోషించుచుండిరి. ఇట్టిచటే నివసించిన ధర్మరాజు నగరమున శత్రువులు నశింప నాతని మంత్రులు, భృత్యులు, ప్రజలును

దనను గూడి ద్యుమత్సేనుని కడకువచ్చి "రాజా! మీ శత్రువు బం
ధుమిత్రుడై మృతినొందెను. కాన మీరు విజయము చేసి మరల మీ
రాజ్యము స్వీకరించుటకు మమ్ముల నానందింపజేయ గోరుచున్నారము
ఇదిగో భద్రగజము. దీని నధిరోహింపుడు." అని వేడుకొనిరి.

ఇదంతయు కనుచూచుచున్న యచ్చటివారందరు నిశ్చే
ష్టులై యున్న సమయమున [illegible] జరుగుట కేదో
[illegible] కారణము ఉండవలయును. అది యేమో చెప్పుమా యని యాశ్చ
ర్య సంతోషములతో కొట్టుమిట్టాడుచుండిరి.

అట్టి సమయమున నారదమహర్షులవారు "భళి రా హరిమ
హిమను [illegible] పతివ్రతల [illegible]" అని వీణను తంబుర వా
యించుకొనుచు గగనమునుండి యచ్చటికి దిగుదెంచిరి. అప్పుడందరు
లేచి [illegible] అర్ఘ్యపాద్యాదులొసంగి సముచిత సత్కారము చేసిరి.

మధ్యలో జరిగిన సంగతులు నారదుని వలన తెలిసికొన
గోరి దీని రహస్యము తెలుపుమని నారదుని కోరిరి. అశ్వపతికి
[illegible] చూడగనే [illegible] సావిత్రీ సత్యవంతుల
[illegible] జ్ఞానము వచ్చుటయు, చెప్పినగడువు
[illegible] కూడచూచి యుండుటయు తన కు
[illegible] నారదులవారు
[illegible] ఫలమనియు, ఆమె వ
[illegible] యమునకు [illegible] చుండ
[illegible] వాగ్వాదము జరిపి [illegible] యనుగ్రహము
[illegible] కాలమున నన్ని శుభకార్యములకు కారణభూతురాల
[illegible] నుడివి, యికసత్యవంతునకు నాలుగువందల సంవత్సరములు

బ్రతుకు ననియు, నూర్గురుపుత్రుల బడయుననియు వారల కెఱింగిం
చి వారిని సుఖముగా రాజ్యము చేయుచునుండుడని చెప్పెను. అశ్వ
పతికి నూర్గురుపుత్రులు పుట్టెదరని వాక్రుచ్చియందరి నాశీర్వదిం
చి గగనమునకు బోయెను. అందరును మిక్కిలి సంతోషించుచు
సావిత్రి పాతివ్రత్యమునకు సంతసిల్లి యామెను గొనియాడిరి.

పిదప నచ్చటివారందరును బహుసంతోషమున ద్యుమత్సే
నుని పురమునకు బోయిరి. వీరు వచ్చుచున్నారని తెలిసి వారిని జూచు
టకు ప్రజలందరు నెదురుగా బోయి వారిసంతోషమును తెలియ జే
యుచు పుష్పవృష్టి కురిపించిరి. ఎచ్చటజూచినను జయజయధ్వను
లు మ్రోగుచుండెను. వారు మెల్లగా కోటలో బ్రవేశించిరి.

పిదప ద్యుమత్సేనుడొక శుభదినమున సత్యవంతునకు యౌ
వరాజ్యపట్టాభిషేకము నొనర్చెను. అందరును సంతోషించిరి. బంధువు
లు వారివారి గ్రామములకు బోయిరి. శుభముగా రాజ్య పాలనము
జరుగుచుండెను.

"ఓధర్మరాజా! యీసావిత్రి తన యత్తమామలను, జననీ
జనకులను, భర్తను, దన్ను, కులమునంతను గూడ నుద్ధరించెను. ఆ
మెచరిత్రము వినినవారినిగూడ నట్లే యుద్ధరించును. కనుక నీవు స
మస్త శుభముల బొందగలవు." అని పాండవులతో సావిత్రిచరిత్ర
మును మార్కండేయ మహాముని చెప్పి వారిసితోడ్కొనిబోయెను.



౪. భరతోపాఖ్యానము



పూర్వము సుగుణవంతుడై ప్రియవ్రతుని జ్యేష్ఠ కుమారుడగు నాగ్నీధ్రుడు మేరుపర్వతమునకు దక్షిణమువనున్న జంబూద్వీపమును ప్రజానురంజకముగా పాలించుచుండెను. ఒకనాడతడు పుత్రకాముండై మందరగిరి సమీపంబున గమలభవుని గూర్చి తపస్సుచేయ నా చతురాననుడు సంతసిల్లి పూర్వచిత్తియను నప్సరసను బంపెను. అతడామెనుగాంచి మోహవశుడై యామెతో శతసహస్ర వత్సరములు రతిసుఖముల ననుభవించి, నాభి, కింపురుషుడు మొదలుగాగల తొమ్మండ్రు కుమారులను బొంది పరలోకము నలంకరించె.

తదనంతరమాతని కుమారులు మేరు పుత్రికలగు మేరుదేవి మొదలుగాగల తొమ్మండ్రు కన్యలను పరిణయంబులైరి. అతని కుమారులలో జ్యేష్ఠుడగు నాభి, మేరుదేవిని పెండ్లియాడెను. ఆమెకు సుదేవియను నింకొక నామధేయముకూడ గలదు. దంపతులిరువురు సంతానముకొఱకై వాసుదేవుని బూజించిరి. అంతనాతడు వారలకు బ్రత్యక్షమై వారికోర్కె దీర్చుటకు తాను సుదేవి గర్భవాసమున జన్మింతునని జెప్పి యంతర్హితుండాయెను. ఆ దంపతులు సంతసిల్లిరి. సుదేవి గర్భము దాల్చెను. నవమాసములు నిండగనే యొక శుభముహూర్తమున పుత్రుడొకడు జన్మించెను. వారాతనికి ఋషభుండని నామకరణము గావించిరి.

నాభి యనంతరమున ఋషభుడు జనులకందరకు బ్రియుంబ

గ్రహించుటకు ధరణి చేతను శతమన్యుఁ డిచ్చిన జయంతియను కన్యను పెండ్లియాడి. యామెవలన భరతుఁడు, కుశావర్తుఁడు, ఇలావర్తుఁడు మొదలుగాఁగల నూర్వురు పుత్రులఁగాంచెను. అందుమొదటి తొమ్మండ్రును రాజులైరి. రెండవ తొమ్మండ్రును వారికి మంత్రులుగానుండిరి. మిక్కిలిగల యెనుబదియొక్కరు కుమారులును బ్రాహ్మణోత్తములైరి.

పిమ్మట ఋషభదేవుఁడు తనకుమార శతంబునం దగ్రజుండును, పరమ భాగవతుండునైన భరతునకు రాజ్యం బప్పగించి జనులకు మోక్షమార్గము బోధించి దివి కేగె.

అట్లు భరతుఁడు అజనాభమునకు రాజై ధర్మశీలుఁడై రాజ్యము చేయుచుండెను. భరతుఁడు పాలించుటంజేసి దీనికి భారతవర్షమను పేరు వచ్చెను. భరతుఁడు పంచజనియను కాంతారత్నమును పరిణయంబై యామెతో సంసారసుఖముల ననుభవించుచు నామెయందు సుమతి, రాష్ట్రభృత్తు, సుదర్శనుడు, ఆవరణుడు, ధూమ్రకేతువు అనునేవురు పుత్రులంబడసెను. ఈతఁడు పూర్వులవలె ధర్మాధర్మ విచక్షణమెఱిఁగి రాజ్యము జేయుచు, దుష్టశిక్షణ, శిష్టరక్షణము గావించుచు, సత్యమును నిజభక్త జన హృదయారవిందుండును, భక్తపరాధీనుండును, పరంధాముండును, పరమపురుషుండును, శంఖచక్రగదా ధారియునైన వైకుంఠవాసుని మనస్సున నిలిపి, భక్తిపూర్వక సేవించుచు నేబదిలక్షల వేలేండ్లు రాజ్యంబు చేసెను.

పిమ్మట భరతుఁడు సంసారసుఖముల నిత్యములని యెంచి, రాజ్యము నేవురు పుత్రుల కిచ్చి, దారపుత్రాదుల విడచి, బహువిధ సంపదల

తో నలకారుగృహంబులబాసి తపోనియతుండై హిమాలయ దక్షి
ణ భాగముచేరెను. పూర్వమచ్చట శివుడు జగన్మోహినితో ర
మించునపుడు జగన్మోహినికి రతిశ్రమమున జెమ్మటగ్రమ్మెను. ఆ
స్వేద జలంబునదిగాప్రవహించె. ఆనదియందువజ్రమయ కీటకము
లేర్పడెను. వానివలననేర్పడిన శిలలేసాలగ్రామములు.ఇవియిప్పటి
కిని దొరకుచున్నవి.ఆ నదినే నేడుగండకీనది యనుచున్నాము.అట్టి
గండకీనదియొద్దనొక రమ్యమైన యాశ్రమమున నేకాకియై, బ
హువిధ పుష్పములను, తులసీదళములనుగోసి దైవమునుబూజిం
చుచు,కందమూలాది ఫలములనాతనికి సమర్పించుచు,తృణమైనను
నమ్మగా బోనీయక యాతనిసేవలు సేయుచుండెను. అతని కితర
చింతలేమి నేకాగ్రచిత్తుడై భక్తియోగంబున దగిలి యానందస
ముద్రమున నీదులాడుచు, కొంతవడి మైమరచుచు, మరల తెలి
వితెచ్చుకొనుచు నాతని దివ్యనామమును నోరార వాక్రుచ్చుచు
కాలము వెళ్లబుచ్చుచుండె.

ఒకదినమున భరతుండు చక్రతీర్థంబనంబరగు నా గండకీనది
యందు స్నానము గావించి ముహూర్తత్రయంబంతర్జలములందు
బ్రణవోచ్చారణంబు సేయుచున్నతఱి పూర్ణగర్భిణియగు నొకహ
రిణి యొంటియై జలార్థమువచ్చి జలపానంబు సేయుచుండెను.
ఆసమయంబున లోకభయంకరముగ మృగరాజ గర్జారవము శ్రు
తివిదారకమై వినవచ్చెను. హపమాహరిణి స్వభావమున భీతయ
గుటంజేసి భయముగ్గలముగా, శరీరమున జెమ్మట కాల్వలుగట్టి ప్ర
వహింప,తల్లడిల్లి చెంగున నది నుల్లంఘించునెడ నా గర్భంబు స
గళితంబై నీటబడెను. ఆహరిణి మృగపతినోట పడుటకు భయబడి

నదీతీరంబున నొకచోబడి మృతిజెందెను.

ఆహరిణపోతము నీటబడి మునుగుచు తేలుచుండెను. అంతటభరతుడు గనులువిచ్చిచూచి కరుణార్ద్రహృదయుండై దానినెల్లయునమరక్షించి పోషింపనిశ్చయించి మెల్లగాదాని యొద్దకుబోయి భుజముపైనిడుకొని తీరమునకుదెచ్చెను. పిదప తన యాశ్రమమునకు గొనిబోయి దాని నత్యాదరమున బెంచుచుండెను.

మృగశాబకమునందుగల ప్రేమంజేసి భరతుడు తనను తామరచి తా చేయవలసిన ధర్మములగు పూజాపరిచర్యాదులకు కాలములేక దానిపోషణార్థమై కాలము వ్యయముచేయుచుండెను. దినక్రమమున నాతని తపంబుచలనమొందసాగెను. ఒకనాడాతడు తనమదిలో

ఉ॥ "అక్కటతల్లిఁబాసి హరి * ణార్భకమాప్తు లేమిఁజేసి యే
దిక్కునులేక యున్ననిట * దెచ్చితినా యెడ నిమ్మృగార్భకం
బెక్కుడు ప్రేమసేసిచరి * యించుచునున్నది నాదుసన్నధిన్
మక్కువచేసి దీనిఁగను * మన్నవలందగఁబ్రోతు నెంతయున్॥

భాగవతము.

శరణుజొచ్చిన జంతువునైనను, శత్రువునైనను గరుణతో డజూచి కాపాడిన పుణ్యంబని సన్మునీంద్రులెల్లరు జెప్పవినియుంటినిగదా. కావ దీనివిడువను" అని తలపోసి దానిని కుమారునికంటె నెక్కుడుగ బ్రేమించుచు, తా స్నానమునకు బోవునప్పుడును, సమిధలను, పర్ణములను, దుంపలను, పండ్లను, తేబోవునప్పుడును తన కడ యుంచుకొనుచు, వన్యమృగంబులవలని భయంబున వెనువెంటదిరుగుచు, నతిస్నేహంబువలన కొంతవడి భుజములపై నైనిడుకొ

లాలించుచు, పచ్చికను దినిపించుచు, హరియు నిత్యనైమిత్తిక కృత్యములనాచరించుటకు మనసు సాధ్యమధ్యకాలేని హరిణపోతకంబునందు నుంచు, ముద్దులాడుచు, నానుచు పెంచుచుండెను.

ఆహరిణపోతంబును చెంగుచెంగున గెంతులువేయుచు, భరతునియొద్దకుబోయి కొమ్ములనాడించుచు నీరుచు, దూరము గాబోయి మరలవచ్చి యూరుపులై శయనించుచు, సంతోషమున నాతనికానందము నొసంగెను. ఇట్లు దానిచూచి భరతుడపరిమితానందము బొందును. ఇట్లుండ నొకనాడా హరిణము యాత్రికులపై నెచ్చటికేని జనియె.

అంతట భరతుడా హరిణపోతము గానంబడమి దుఃఖితమానసుడై కోపముచేసికొని యుండి యున్నదై దుఃఖించుచు "అయ్యో! నా హరిణపోతకమా! క్రూరమృగముల వాతబడితివోగదా! నిన్నుకుమారునివలె పెంచితిని. ఇప్పుడెచటికేగితివో యేమాయెనో తెలియకున్నది, ఏమిసేతును? ఓ హరిణపోతమా! నీవులేని యీయాశ్రమము నాకేల. ఇప్పుడు నేనొంటిగానుండజాల. నీకన్నులు ... నేనెంతయు వలచితిని. తల్లిలేని చిన్నతనమున గారాబముగ పెంచితిని. క్రూరమృగములపై ప్రాణంబువిడచితివి. వనములకేగెంచితివి. కానిక్రూరమృగములకు నెవ్వరు ... నేనేమిసేతును? మరల నిన్నెట్లు గాంతును? నేధ్యానమగ్నుడనైయుండ నన్ను కొమ్ములనాడించు వినోదములనెట్లు నిన్నెట్లు గాంతును? త్వరితగతి పూజాద్రవ్యంబులనెల్ల ... నేనోర్చి ... దూరము గాబోయి ... వచ్చునాయిక ... నిలచుండు ... ముసిందు ... జ్ఞా

మగునట్టి హరిణపోతంబు నెప్పుడు కన్నులార గాంతును? దీనిని వ్వారైన దాచివైచిరో లేక యది ఘోరవన్యమృగముల పాలబడె నో దానిని గాంచుటెట్లు? ఓ దైవమా! యేమిసేతును?" అని బహు భంగుల హరిణమును దలచుకొనుచు పూర్వకర్మవశమున యోగభ్రష్టుడగు భరతుడు నితర జాతిని బుట్టిన మృగశాబకము మీది మోహ మెక్కుడగుచుండ విచారసముద్రమున నీదులాడుచుండెను.

ఎంతటివానికైనను నుదుట వ్రాసినవ్రాత తప్పదుగదా! దారపుత్రాదులను, రాజ్యమును, సర్వసుఖముల విడనాడి తపోవృత్తినవలంబించి, యరిషడ్వర్గములజయించి, దైవచింతతప్ప వేరొకచింతలేని భరతుడు మృగశాబకముమీది మోహమునబడి కొట్టుకొనుచున్నాడుగదా. అట్టి పరమభాగవతునకే కర్మము తప్పనపుడు మనమనగ నెంతవారము?

అట్లుభరతుడువిచారించుచుండ నిరుపేదకుధనము దొరికినవిధమున, కటికచీకటిలో కాంతిగలిగినట్లు, పుట్టుగ్రుడ్డికి దృష్టి కలిగిన చందమున నా హరిణపోతము వచ్చికనుపించెను. అప్పుడు దేశాంతరమేగివచ్చిన కుమారునిజూచిన తల్లిదండ్రులానందము నొందినవిధమున భరతు డుప్పొంగి దానిని కౌగిట జేర్చుకొని ముద్దులాడుచు, శరీరము నిమురుచు, తననేత్రములనుండి వెలువడుచున్న యానందభాష్పములతో దాని శరీరమును తడుపుచు కొంతవడి యానందాంబుధి నోలలాడెను.

ఇట్లుండ కొన్నిదినములకు భరతున కంత్యకాల మాసన్నమాయెను. అట్టి సమయమున నా హరిణము పుత్రునివలె భరతు

నిజాచము నిలువంబడెను. భరతుడును హరిణంబునే మనస్సు నం దుంచుకొని ప్రాణము వదలెను. అందువలన నాతండు మరుజన్మం బున హరిణమై జన్మించెను.

హరిణమై జన్మించినను భగవదారాధన సామర్థ్యంబున తాను హరిణమై పుట్టుటకు కారణము తెలిసికొని కడువిచారించి తనలో "నే భరతవర్షమునంతకు రాజునై రాజులందరు నన్ను బ్రస్తుతింప కుమారులను రాజులఁజేసి సర్వసంగ పరిత్యాగము గావించి నే రాజఋషినై మెలంగియు, నే నా హరిణమందలి మోహమున హరిణమునై జన్మించితిని. ఏమి నా యవివేకము. ఆ హరిణపోతము కతమున నా తపస్సునకు భంగము కలిగె. నే మోక్షదూరుండనైతిని." అని యనుకొని తెలివి తెచ్చుకొని మరల నేకాకియై తల్లిని బాసి తక్షణమే పులస్త్యపుల యాశ్రమమునకుఁ బోయి యచ్చట మృగదేహత్యాగావసానంబునకై దైవంబును ధ్యానించుచు, తుదకు శరీరమును విడచెను.

పూర్వమంగిరసుడను బ్రాహ్మణోత్తముడు గలడు. అతడు పరమశాంతుడు; తపస్స్వాధ్యాయ నిరతుడు; పరమ పవిత్రుడు; సుగుణశీలుడు; కరుణార్ద్రహృదయుడు; నీతికోవిదుడు. అతనికిద్దరు భార్యలుగలరు. అందు ప్రథమభార్యకు తొమ్మండ్రు పుత్రులును, రెండవభార్యకు స్త్రీ పురుషు లిద్దరును జననమొందిరి. రెండవభార్యకు గలిగిన పుత్రుడే పరమ భాగవతుడును, రాజర్షిప్రవరుండును, హరిణ జన్మము నొందినవాడునైన మన భరతుడు. అతడీజన్మమున నితరులతో సాంగత్యము గలుగ జేసికొన గూడదని

నొంది, మిక్కిలి భయమునొంది యెల్లప్పుడు మాధవుని మదిని దలచుకొనుచు శ్రీహరి యనుగ్రహమున పూర్వజన్మముల జ్ఞప్తికి దెచ్చుకొనుచు, నొకజడుని చందమున బ్రవర్తించుచు జడభరతుడని పేరుగాంచెను.

జనకుడగు నంగిరసుం డితనియందలి ప్రేమచే గారాబమున బెంచుచు బ్రాహ్మణుడు చేయవలసిన కర్మలం జెప్పుచుండెను కాని భరతుడు బ్రాహ్మణ కుమారుండై కర్మల యందిచ్ఛలేక యుండియు పితృనియోగమున నాతని సన్నిధియందే గాయత్రి మంత్రోపదేశంబు నొంది వేదముల నధ్యయనము సేయుచుండెను. తండ్రియు నితను వినయ విధేయతలతో జేయు పనులకు కమసంతసించుచు నింకను నాతని కాచార వ్యవహారముల గఱపుచుండెను. అతడును విసుగువిరామము లేక శ్రద్ధాభక్తులతో నేర్చుకొనుచు జననీ జనకుల సంతోష పెట్టుచుండెను. అట్లు కుమారునకాచారవ్యవహారముల గఱపి కొన్ని వత్సరముల పిదప నీలోకమును బాసి పరలోకగతుడయ్యెను. అతనితోడనే సుగుణశీలయు, పరమపతివ్రతయునగు భార్యయు నగ్నిప్రవేశంబు గావించెను.

భగవద్భక్తుడగు భరతుని మహిమలు తెలిసికొనలేక నాతని సవతితల్లి కొమారులవినీతులై యాతని శాస్త్రముల జదువనీయక యనేకవిధముల బాధించుచుండిరి. అతనిచేత నీ గృహకృత్యములన్నిటిని జేయించుచుండిరి. పావనుడు భరతుడును పిచ్చివానివలె వారు చెప్పు పనులెల్ల నిర్వర్తించుచు, వారు పెట్టినదేదియైన జిహ్వకు రుచిగా నేమలది దానిని భక్షించుచు, సుఖదుఃఖము

లఁ జెంచక, ఎండవాన రాత్రిబగలువని తలపక, నిద్రాహారములకు లక్ష్యపెట్టక ప్రవర్తిల్లుచు నూక, చిట్టు, పొట్టు, తవుడు, తెలక పిండి మొదలుగాఁగల గ్రాస్యముల నమృతముకంటె నెక్కుడుగా భావించి భక్షించుచు, వృషభంబునుంబోలె బనిచేయుచు మలి నాంబరములతోడను, మన్నుబట్టి నల్లగానున్న యజ్ఞోపవీతములతో డను నివురుగప్పిన నిప్పుచందంబున కృషి కర్మంబునందు తవకు ని యోగించిన పనులఁ జేయుచు చేని కాచుచుండెను.

ఆ కాలమున వృషలుడను ధరణీనాథుఁడు గలఁడు. అతఁడు సంతానకాముఁడై నరపశువును కాళికాదేవికి బలిసేయ సమకట్టి నరపశువును దెమ్మని భృత్యుల నాజ్ఞాపించెను. వారు తిరిగి తిరిగి యొకని గొనితెచ్చిరి. కాని వారు తెచ్చిన పిదప దైవయోగంబు న నాతఁడు తప్పించుకొని పారిపోయెను. అతని వెదకి తీసుకొనివ చ్చుటకై భృత్యులు పోయిరి. వారికతఁడు దగపడలేదు. వారేమి సే యుటదియుఁ దోచక తిరుగుచుండ నారాత్రి మలినాంబరమును ధరించి జడుని చందమున చేని కావలియున్న విప్రయోగిని మన భరతుని గాంచి మంచి నరపశువు లభించెనని యాతనిబట్టి తీసికొనిపోయిరి.

పిదప నాతని కాళికాలయంబునకు దీసికొనిపోవ నుద్యు క్తులై యాతని * భర్గంగస్నానమాచరింపఁజేసి, నూతన వస్త్రంబుగ ట్టించి, పుష్పమాలికా గంధపుష్పాదులతో నలంకరించి, పంచభక్ష్య పరమా న్నంబుల భుజింపఁజేసి మహావాద్య ఘోషంబులతోడ నాతని కాళికాలయమునకుఁ దీసికొనిపోయిరి. పిదప దేవి సమ్ముఖంబున నాతని బలి యొసంగ నా నరపశువు రక్తంబున దేవిని సం

తోపబెట్టదలచి ఖడ్గము చేబూని నిలచెను.

క్షేత్రపాలుడు తనను కాళికి బలినీయ సిద్ధముగా కరవాలముచేబూని నిలచినను భరతుడు జంకుగొంకులేక భూపతియందును, ఖడ్గమందును, చండికయందును, దానచ్యుత భావముంచి హృదయంబున వానిని ధ్యానించుచు భయమునునదిలేక యుండెను.

అట్టిసమయమున విప్రుడును, పరమశాంతుడును, సుగుణశీలుడును, భగవద్భక్తుడు నగు భరతునిహింసింపదలచిన వృషలునిపై క్రోధంబు మున్ముందిగొన హుంకరించుచు నా దేవి పాపాత్ముడైన యాతని భృత్యవర్గంబుల దలల దుంచి వైచి, వృషలుని శిరముగూడదుంచి చేబూని కొంతవడి నాట్యముగావించి, విప్రునిబ్రోచి యంతర్హితయయ్యెను. పిదప నా విప్రపుంగవుడు చండికాలయంబును వదలి మరల తనపొలమునకుబోయి చేని కావలియుండెను.

"బ్రాహ్మణోమమ దేవతా" యను వారోక్తి గలదు. అది యెట్లన యందరికంటెవిష్ణు డధికుడు. అట్టి వైకుంఠవాసుడు బ్రాహ్మణులనాదరించును. గాన వారు మానవులకు దైవసమానులు. అట్టి విప్రునిజంపుట పంచమహాపాతకములలోనొకటి బ్రహ్మస్వరూపంబును, వేదరూపంబునగు కేశవుని దేహము బ్రాహ్మణోత్తములు ధరింతురు. అందువ నేవారుపూజ్యులు. తత్త్వబుద్ధి శమదమాదిగుణములుగలవిప్రుల బూజచేసిన మాధవునిపూజచేసినట్లగును. అట్టిభూసురుల పూజించుమానవుడు తప్పక భూతలమున మోక్షమార్గమును గాంచును. గాని వారినిహింసింపదలచినవాడు వృషలునివలె నశింతురు.

సింధుదేశమును రహూగణుడను భూపాలుడు పాలనము సేయుచుండెను. అతడొకదినమున నిక్షుమతీ తీరమున నున్న కపిలమహాముని యాశ్రమమునకుఁబోయి యాతనిదర్శించి యాతనివలన తత్త్వమెఱుఁగఁగోరి శిబికారోహణము సేసిపోవుచుండెను. శిబికావహులు మిక్కిలియలసిరి. అట్టి సమయమునచేని కావలియున్న భరతుని వారుగాంచి యాతఁడొక యున్మాదునివలెనుండుటంజేసి యాతనిచే శిబికము మోపింతమని యాతనిదెచ్చి పల్లకిని మోయమనిరి.

భరతుడు బోయలుచెప్పిన చొప్పున తనమనస్సుకొలది యతివేగము ఱాలు, రప్పలు, గుట్టలు, మిట్టలుచూడకుండ పల్లకి భారము తనదికానట్లు భావించుచు మోసికొనిపోవుచుండెను. మిగిలినవారు వానితో సమముగా పరుగిడఁజాలక లోనున్నభూకాంతున కాయాసముకలుగఁజేయుచుండిరి. అంతనాధరణీనాథుడు శిబికావహుల బిలచికోపించెను. అంతవారట్లు చేయుటలేదనియు, దీనికంతకు నాక్రొత్తబోయయే కారకుడని వానిని జూపిరి. అంతరాజు బలాత్కారంబునం బుట్టిన కోపంబువంగోపించి, విమర్శదప్పి నీఱుగప్పిన నిప్పునుంబోలె కనఁగానరాని బ్రహ్మతేజంబుగల భూసురోత్తముని కర్ణకఠోరంబుగా నిష్ఠురవాక్యంబుల నిట్లనియె.

చ॥ అలసితి వెంతయున్ ముసలివాఁకటడస్సితి వెన్ను మిక్కిలిం
బలుచనయున్న దీ శిబిక భారము దూరము మోసితే గతిన్
నిలిచెదవంచు భూవరుఁడు సిబ్బరముల్ దగఁబల్కె నా మొఱం
బలుకక మోసె నా శిబిక బ్రాహ్మణవర్యుఁడు పార్థివేశ్వరా॥
(భాగవతము)

అంత మరల నా భూకాంతుడు.

సీ॥ ఓరిదుర్మద వినరోరి జీవన్ముక్త
నా యాజ్ఞఁదప్పించి నడిచెదీవు,
ఈవక్రిమార్గంబు లిన్నియు విడిపించి
నడిపింతు నిన్ను సన్మార్గమందు,
నవిరాజగర్వాంధుఁడగుచు గుణత్రి
యంబునవృద్ధిఁ బొందినభూవరుండ,
బద్ధ ప్రలాపముల్ వల్కుచుండినఁజూచి
శమదమాదులచేఁ బ్రశస్తుఁడగుచు,
తే॥ జగతి బ్రహ్మస్వరూపమై సకలభూత
ములకు నత్యంతహితుఁడైన భూసురుండు
మోగివర్తన దెలియలేకున్న రాజు
నంత వీక్షించి యుల్లసిల్లనుచుఁబలికె॥

(భాగవతము)

ఓభూపాలా; మీరుసెప్పినదంతయు సత్యము. ఈ శిబికభారము నాశరీరమునకుగాని నాకు గలుగనేరదు. వ్యాధులు, శత్రుభయంబులు, జరామరణంబులు, నహంకార మమకారములు, స్త్రీమాతిశయంబులన్నియు దేహముతోడ జనించి దానితోడ నశించునుగాని జీవునకుండవు. నేను మీరుసెలవిచ్చినట్లు జీవన్ముక్తుండగాను. కష్టసుఖములు, శరీరమునకుగాని జీవునకుగావు. నీవు ధరణీనాథుండవుగాన నన్నాజ్ఞాపింపవచ్చును. శిక్షింపవచ్చునుగాని "నన్నుమిట్టకు నామాలకాకి" యనునటులు నేనొకరిసాంగత్యము జేసు

క రుధిరపిపాసితమైనయట్టి నన్నుఁ జేసి యేమి సేయును? నేనేమి యుఁ దెలియని వాఁడను. ఇట్టి నన్ను శిక్షించినను నది వ్యర్థము గాక యనునా? యనుచును నాపై నోర్మియుంచి ప్రార్థించి విశేషంబు నం జేసి కుటిల మొనరించి ప్రార్థించెను.

అంతట నాగభూషణి తర్జనిని నాశ్రితుండై సుతుండంజేసి బహుమానంగ నిర్మలభక్తియైన భాగవత వాక్యంబులవిని యా శివకేశవులిట్లు దయావంతుండైన తత్త్వమునకు సాష్టాంగ దండప్రణామంబులాచరించి సర్వేశ్వరప్రీత్యర్థముగ నిత్యములు మోడ్చి నిలువఁబడె

సీ॥ ధనదాదిసురులకుఁ దలఁపఁ దెలియఁడవు నీవ
ధూతపాపుఁడ నైతి నాదరింపు
నేమి చేసిన దరియించంగ వచ్చితిఁజట నోర్వఁగఁడవు
నొంటి సమట నేఁడు
[illegible] జేయునట్లు [illegible]
[illegible] యాఁకిపిల మహామునీంద్రు
[illegible] మహాత్మ్యంబు దవిలి విచారింప నెఱుఁగ
క చేసితిఁ గరుణఁ జూచు

తే. తప్పు సైరింపు నేయాసు దండమునకు
పాకశాసనకు వజ్రాయుధమున
[illegible] చండదాగ్రకదనద శస్త్రాస్త్రములకు
[illegible] విఫ్రిసి కేవది వెలచినట్లు.

(భాగవతము)

ఇంకను నేను తత్వజ్ఞానాపేక్షితుండనై కపిల మహామునీం ద్రునిగడకుబోవుచున్నాడను తమరు లోకనిరీక్షణార్థంబు చరియిం చుచున్న కపిలమహామునీంద్రులని తోచుచున్నది. నేరాజ్యమదాం ధకారమున మిమ్ముబోంట్లు మహాత్ములదూషించినందులకు నన్నుకరు ణింపగోరుచున్నాడను. మీ రార్త బంధువులు అగుటన మీకరుణా కటాక్ష వీక్షణములవలన మహాత్ములకవమానంబు నేసిన పాపంబువ లన విముక్తుండనయ్యెద. మీ రరిషడ్వర్గంబుల జయించినవారలు మేము వానినిజయించ నేరక సారము లేనిసంసార సాగరమువబడికొట్టు కొనుచు శీఘ్రకాలమున నశించుచున్నారము." అనియున నంతవిప్ర పుంగవుడిట్లనియె.

"ఓక్ష్మాపాలా! నీవువిద్వాంసుడవయ్యు మాయవలన నేమి యు దెలియనివానివలె చరియించుచున్న వాడవు. ఈప్రపంచమం తయుమిథ్య. మనస్సుగుణ ప్రవాహములచే వికారమునొందుచు సుఖదుఃఖముల ననుభవించుచుండును. చిత్తమెప్పుడు గుణరహితం బగునో యప్పుడు ముక్తినొందును. స్థావర జంగమంబులైన జీవుల కు వసనుండేవిధమున ప్రాణవాయుట్లీశ్వరుడు జీవాత్మ స్వరూపం బున నుండును. అట్టి జీవాత్మమాయ నెంతకాలము గెలువకుండు నంతకాలము ముక్తింబొందజాలదు. కాని యెన్నడరిషడ్వర్గంబుల జ యించి తత్వజ్ఞానము బొందునో యప్పుడు మోక్షమార్గము వెద కికొనవదగును." అనివలుకనప్పుడు రహూగణుండు" ఓబ్రాహ్మ ణోత్తమా! మీరునాసంశయంబులు దీర్ప సమర్థులుగాన వానినిదీ ర్చి తత్వయోగము దెలియజేయుడు" అనెను.

అంత నా బ్రాహ్మణుడు "భూవరా! నీవు మానవుడవయ్యు రాజనను గర్వంబున శిబికనుండు గూర్చుండి దానిని నీవంటి మానవులచే మోపించుచు వారికష్టము తెలిసికొనలేక దయమాలి మెలగుచుండుటం జేసి మావంటి మహాత్ములచే ప్రాపించియుండదగినవాడవు. గాన తత్త్వజ్ఞానంబుపై జాగరూకతతో మెలగుము. ఈ జగత్తంతయు మాయచే కల్పింపబడినది. జ్ఞానరూపంబును, బరమార్థంబును నైన బ్రహ్మంబొకటియె సత్యంబు గాని జగత్తసత్యంబు. నేను బూర్వంబున భరతుఁడనువాఁడ ఋషభుని కుమారుడనై బుట్టి భారతవర్షమునకు రాజనై సర్వసంగపరిత్యాగినై యేకాగ్రచిత్తంబున భగవంతుని ధ్యానించుచు మృగంబుతోడి స్నేహంబువలన మృగంబనై పుట్టియు, నప్పుడైనను నాభక్తిప్రభావమున మానవుడనై యిట్లు చరియించుచున్నాఁడను. గాన నరుడు హరిధ్యానపరాయణుండై మెలఁగి న మోక్షమును పొందును. నరునకు సంసారమొక నరకము. సంసారసాగరమునబడి యీ మాయలోని మానవుడు తనభార్య, తనపిల్లలు, తనగృహము అను మమకారమును వీడక ధనముకొరకై మొండమావులఁజూచి నీరున్నదని భ్రమపడిపోవు మృగము చందమున, కారడవి దయ్యమున విపినములందు గాంచి నిప్పని భావించి వెంటపరుగువిధమున యాచకవృత్తి నవలంబించి యింటింటికి తిరుగుచుండును. ధనములేమిచే నేమియు గొనజాలక సంతప్తుడై సంతప్తిలేనివృక్షము వైపుచూచు పగిది ధనహీనులు సంపన్నులవైపు, దాహాగ్నిచే జలమునకై జలములేనినదికి పోవు వంకమున లోభత్వమున ఫలము చేయలేక ధనవం

తుం నాశ్రియుంచెను, ఎంతకాలము కాలేక నీవు [illegible] కాలవ్యయ [illegible] ప్రార్థమానవారు పగుచున్నారు [illegible] వారిని [illegible] మూర్తియుగమును, [illegible] కట్టుబట్టలేక [illegible] చేయునాసనము [illegible] రాను [illegible] హించుచు, [illegible] సంసారిసమ్రియులు [illegible] లై యజ్ఞాంధకారమునబడి కొట్టుకొనుచుందురు. గృహస్థాశ్రము గలవారింకను ధనముం గోరియున్న దానితో తృప్తినొందక మాతాపితరుల, సోదరుల జంపుకొనుచు, నానాధర్మములు చేయుచేక, మెవుడు నా ధనముతో స్వర్గము నందుదును భావమున నెంచుచు చోరాగ్ని భయములకుం దల్లడిల్లుచు, నవ్యాధిను వ్యాధిపీడితులై ఔషధములకై ధనము వ్యయపరచుచు నిహలోక సుఖంబుల కాంక్షించుచు మోక్షమార్గము గానక కొట్టుకొనుచుందురు. నరుడు గాలచక్రనియంత్రితుండైన శంఖచక్రగదాధారిని గొల్వక పాషండులతో స్నేహముజేయుచు వారలచే నవమానముల నొందుచు తుచ్ఛసుఖంబుల కాశపడుచు మైథున నిమిత్తము సుతదారాదులతోడ స్నేహముజేయుచుందురు. కావున నీవు మాయచేత సంసారమార్గంబైన రాజభావంబు విడనాడి సర్వభూతములయందును దయగలిగి "మోక్షమునుబొందుము" అనితత్త్వమును బోధించెను. భూపాలుడు పిన్నపెద్దలకు విప్రులకందరకు నమస్కారము సేయు, భరతునిపాదములు తాకినమాత్రమున పాపములు నశించెనని యా, హరిభక్తియుక్తమనమున యూ, నాతనిస్తుతించుచు తత్త్వజ్ఞానుండైన ముని

విప్రేంద్రున నాభాగపాలునిచే వందితచరణుండై, కరుణారస పూరితస్వాంతుండై, భూమిపై కొన్నివత్సరములు చరియించి కళేబరమును విడచి మోక్షముఁ బొందెననియు, భగవద్భక్తులు తప్పక మోక్షమును పొందుదురనియు, శుకయోగీంద్రుడు పరీక్షిన్నరేంద్రునితో జెప్పెను.

(సమాప్తము.)



ప్రతులకు,

ధవళ వెంకట బలరామయ్య

టీచరు.

ఇచ్ఛాపురం. (గంజాం జిల్లా)

అని వ్రాయవలెను.

14305